



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


ఆదివారం 17 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 361 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సీఏఏపై స్టే విధించండి..

సుప్రీంలో ఒవైసీ పిటిషన్



• 2లో

# తెలంగాణలో మే13న పోలింగ్

## 17 లోకసభ, ఒక అసెంబ్లీ స్థానానికి ఎన్నికలు



**హైదరాబాద్, మార్చి 16 (అక్షరం న్యూస్) :**

సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్‌ను ప్రకటించారు. తెలంగాణలో మొత్తం 17లోకసభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో నిర్వహించ నుండగా తెలంగాణలో నాలుగో విడత పోలింగ్ జరగనుందని ఆయన వెల్లడించారు. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చింది. 13న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని ఈసీ వివరించింది. లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడత జరుగనుండగా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో

మిగతా 2లో..



# నీటి కొరత నిజమే

- -సాగునీటి సమస్య ఉన్నది వాస్తవమే..తప్పంతా గత ప్రభుత్వానిదే
- -ఈ వంద రోజుల్లో అన్నీ చేశామనుకోవడం లేదు
- -లోక్‌సభ ఎన్నికలకు వందరోజుల పాలనే రెఫరెండం
- -ప్రధాని మోదీకి తెలంగాణ అని పలికే అర్హత లేదు
- -ప్రెస్‌మీట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 16 (అక్షరం న్యూస్) :** రాష్ట్రంలో వ్యవసాయానికి నీటి కొరత సమస్య ఉన్న మాట నిజమేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంగీకరించారు. అయితే ఈ పాపం పూర్తిగా గత ప్రభుత్వానిదేనని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆదివారంతో వంద రోజులు పూర్తి కానున్నది. ఈ నేపథ్యంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, రాజ్యసభ సభ్యుడు ఎం అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు రేవంత్‌రెడ్డి బదులిస్తూ

మిగతా 2లో..

# ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు..

## ఏప్రిల్ 19న మొదటి విడత పోలింగ్



**హైదరాబాద్, మార్చి 16 (అక్షరం న్యూస్) :**

కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు.

లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరో దశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడో దశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు.

ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశా రాష్ట్రానికి రెండు దశల్లో ఎన్నికలు

మిగతా 2లో..

# ఈడీ కస్టడీలో కవిత..

## ఆ ఆరుగురిని కలిసేందుకు అనుమతి

**హైదరాబాద్, మార్చి 16 (అక్షరం న్యూస్) :** ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిన ఈడీ.. నిన్న (శుక్రవారం) రాత్రే ఢిల్లీకి తీసుకెళ్లింది. రౌజ్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చగా.. 7 రోజుల రిమాండ్ విధించింది. ఈనెల 23వతేదీ వరకు ఢిల్లీలోని ఈడీ హెడ్ క్వార్టర్స్‌లో కవితను విచారించనున్నారు. అయితే కస్టడీ సమయంలో కవితకు కొన్ని స్పెషల్ సదుపాయాలు కల్పించనున్నారు. కవిత పెట్టుకున్న అభ్యర్థనకు కోర్టు అనుమతిస్తూ.. ఈడీకి కొన్ని ఆదేశాలు

మిగతా 2లో..



## కోడ్‌ను పక్కాగా అమలు చేయాలి

ఏప్రిల్ 15 వరకు ఓటరు దరఖాస్తుకు అవకాశం

నగదు, మద్యం, తాయిలాల పంపిణీపై నిఘా

జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఈవో వికాస్‌రాజ్



• 2లో

## బీజేపీని గెలిపించేందుకు ప్రజలు డిసైడ్



**నాగర్‌కర్నూల్, మార్చి 16 (అక్షరం న్యూస్) :** ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ప్రజలు తమ ఫలితం నిర్ణయించేశారన్నారు ప్రధాని మోదీ. నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ దుష్టపాలనలో తెలంగాణ రాష్ట్రం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వల్ల ఒరిగేదేమీ లేదన్నారు.

పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయి. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు

మిగతా 2లో..

## ఏసీబీ వలలో చిక్కిన జలమండలి చేపలు



• 2లో

## భారీగా నగదు పట్టివేత



• 2లో.

# అకాల నష్టం

- -సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల్లో వడగండ్ల వాన
- -భారీగా దెబ్బతిన్న పంటలు.. రైతన్న కన్నీరు

• 2లో



# ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు..

జరుగనున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది.

ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ డయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోంరాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార?ండ్
లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు.

సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు.

### బీజేపీని గెలిపించేందుకు
# ప్రజలు డిసైడ్

వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయింది. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. ఇప్పుడు ఈ రాష్ట్రం కాంగ్రెస్ చేతుల్లోకి వెళ్లిందన్నారు. కాంగ్రెస్ దుర దృష్టి అంతా.. తెలంగాణపై ఉందన్నారు. తెలంగాణను నాశనం చేయడానికి కాంగ్రెస్‌కు ఐదేళ్లు కూడా పట్టదన్నారు. తెలంగాణను కాంగ్రెస్ ఎప్పుడూ అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలనతో మోసం, దోపిడీ తప్ప ఏదీ లేదన్నారు. కాంగ్రెస్ చెప్పిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.గరీబీ హఠావో అనే నినాదం ఇచ్చిన కాంగ్రెస్ .. పేదరికాన్ని తొలగించిందా ? అని ప్రశ్నించారు మోదీ. భారత్‌లో మోదీ వచ్చాక.. మార్పు వచ్చిందన్నారు. మోదీకి ప్రజలు తమకు సేవ చేసే అవకాశం కల్పించారన్నారు. మార్పుకు ఒకే ఒక గ్యారంటీ ఉందని.. అదే మోదీ గ్యారంటీ అన్నారు.. ప్రధాని. పదేళ్లలో దేశంలో తొలిసారిగా.. పేదలకు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ అయ్యిందన్నారు. పేదలకు మంచినీరు, ఉచిత విద్యుత్, ఫ్రీ వ్యాక్సిన్.. చేరాయన్నారు. అందుకే అన్ని చోట్ల కూడా కమలం వికసించేలా తెలంగాణ ప్రజలు.. ఓట్లు వేసి గెలిపించాలన్నారు.

"భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవు. ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైంది. మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు" అని మోదీ తెలిపారు.

# నీటి కొరత నిజమే

రాష్ట్రంలో సాగునీటి కొరత సహా అనేక సమస్యలున్నాయని.. గత ప్రభుత్వం చేసిన పాపాలింకా కొనసాగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా అడ్డగోలుగా వ్యవహరించిన కారణంగానే కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. వందరోజుల పాలన సంపూర్ణమైన సంతృప్తినిచ్చిందని అన్నారు.

మా పాలనకు రెఫరెండం
వచ్చే లోక్‌సభ ఎన్నికలు తమ ప్రభుత్వానికి రెఫరెండమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ వంద రోజుల పాలనను చూసి ప్రజలు ఓటేయాలని పిలుపునిచ్చారు. తాము 11 స్థానాల్లో గెలిచే అవకాశాలున్నట్టు సర్వేలు తేల్చాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిని, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వైబ్రెంట్ మాస్టర్ ప్లాన్ -2025ను రూపొందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండటం ఖాయమని అన్నారు. తామెవరిపైనా కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడబోమని, అలాగని అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులపై జ్యుడీషియల్ విచారణ చేయిస్తున్నామని, ఈ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏపీలో ఎన్నికల ప్రచారంలో తాను పాల్గొంటానని తెలిపారు. రాష్ట్రంలో మిగతా సీట్లకు అభ్యర్థులను 19న ప్రకటిస్తామని చెప్పారు.

మోదీ.. ఈడీ కలిసే వచ్చారు
ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఎన్నికల స్టంట్ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒకరోజు ముందు అరెస్టు చేయడం దేనికి సంకేతమో ప్రజలే అర్థం చేసుకోవాలని అన్నారు.ముందు ఈడీ వస్తుం ది.. ఆ తర్వాత మోదీ వస్తారని ఇది వరకు అనుకునే వారిమని కానీ శుక్రవారం మోదీ, ఈడీ కలిసే రాష్ట్రానికి వచ్చారని అన్నారు. కాంగ్రెస్‌ను దొంగదెబ్బ దెబ్బతీసేందుకే ఈ డ్రామాలని, ఈ డ్రామాలను కట్టిపెట్టి తెలంగాణకు మోదీ ఏం చేశారో చెప్పాలని సవాల్ చేశారు. కవిత అరెస్టు విషయంలో మోదీ, కేసీఆర్‌ల మౌనం వెనుక వ్యూహమేంటని సీఎం ప్రశ్నించారు.

చిదంబరంతో భేటి
మాజీ కేంద్రమంత్రి చిదంబరంతో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భేటీ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికలపై చర్చించినట్లు సమాచారం.

అడ్వెంచర్లు చేస్తే పదవులిస్తాం..
కాంగ్రెస్‌లో ఉన్న వారిని వదిలి.. బీజేపీ నుంచి వచ్చి చేరిన జితేందర్‌రెడ్డికి రెండు పదవులివ్వడంపై అడిగిన ప్రశ్నకు రేవంత్‌రెడ్డి స్పందిస్తూ 'అడ్వెంచర్లు చేస్తే పదవులిస్తాం. అవసరాలను బట్టి క్రమక్రమంగా పదవులిస్తాం' అని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్లపై మాట్లాడుతూ.. మన రాష్ట్రానికి చెందిన కొన్ని సంస్థలు తమ పేర్లు వెల్లడించకుండా మీడియాకు ప్రకటనలిచ్చాయని ఆరోపించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ నేత రోహిన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు సంతోషకరం

సీఎంకు మంత్రులకు స్థానిక ఎమ్మెల్యేకు ధన్యవాదాలు ఆర్యవైశ్య సంఘం నాయకులు.




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్:**
ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు సంతోషకరం సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులకు ధన్యవాదాలు త్వరగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి అమలు చేయండి పేద ఆర్యవైశ్యులకు ఎంతో ఉపయోగ పడుతుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెనిశెట్టి నటరాజశేఖర్ కోశాధికారి తిరుమల కిషోర్ వెంకటరమణ వెంకటేశ్వర్లు చిదురాల రవీందర్ లు అన్నారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప పనిని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా రంజక పాలనలో ఆర్యవైశ్యుల కోసం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు ఆర్యవైశ్యులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న రాజకీయ పార్టీలు తమకు ప్రాతినిధ్యం సరిగా ఇవ్వడం లేదని ఎన్నికల సమయంలో టికెట్లు కేటాయించడం లేదని కనీసం ఈసారైనా కార్పొరేషన్ చైర్మన్ నామినేట్ పదవులను 50% ఆర్యవైశ్యులకే కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే ను కోరారు.ఈ విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నటరాజశేఖర్ చితురాల రవీందర్ వెంకటరమణ కిషోర్ వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకురాలు గాదే స్రవంతి తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## రబీ 2022-23 రైస్ ను సకాలంలో అన్ని రైస్ మిల్లర్లు బిడ్డర్లకు అప్పగించాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యాం ప్రసాద్ లాల్**



**పెద్దపెల్లి, ప్రతినిధి మార్చి-16 అక్షరం న్యూస్**
రబీ 2022-23 సీజన్ లో ధాన్యం టెండర్లు పూర్తి చేశామని, అట్టి టెండర్ అర్హత పొందిన సంస్థకు రైస్ మిల్లర్లు సకాలంలో ధాన్యం అప్పగించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో సివిల్ సప్లై కమిషనర్ వారిచే నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ పౌరసరఫరాల శాఖ అధికారి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ లతో కలిసి పాల్గొన్నారు.రబీ 2022-23 రైస్ డెలివరీ, ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ రైస్ డెలివరీ , 2023-24 ఈ ఆసంగి పంట కొనుగోలు సన్నదత పై పౌరసరఫరాల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ లో పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిలి వానాకాలం(ఖరీఫ్ )2023-24 సీజన్ కు సంబందించిన సిఎంఆర్ డెలివరీని అందరు మిల్లర్లు మొదలుపెట్టి, సకాలంలో పూర్తి చేయాలనీ అన్నారు.అదేవిధంగా రబీ 2023-24 సీజన్లో ధాన్యం సేకరణకు అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్కుమార్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం.శ్రీకాంత్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు





ఓదెల/పెద్దపల్లి మార్చి 16 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని రైతు వేదిక భవనంలో శనివారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా 36 కల్యాణ లక్ష్మి ఒకటి షాది ముబారక్ 37 చెక్కులు
దాదాపు 37 .%శీ%4292 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తెలంగాణలోని ఆడబిడ్డల పెళ్ళికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు తప్పకుండా తులం బంగారం ఇచ్చే కార్యక్రమం నిర్విఘ్నంగా నిర్వహిస్తామని తప్పకుండా ఆ పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పథకాన్ని లాంఛనంగా త్వరలోనే ప్రారంభిస్తారని అప్పుడు ప్రతి ఆడబిడ్డ ముఖంలో చిరునవ్వు చూడటమే తమ లక్ష్యం అని అన్నారు అదేవిధంగా రైతులు ఎస్సారెస్పీ నీటిని వృధా చేయకుండా పంటలకు వినియోగించుకోవాలని కొంతమంది రైతులు నీళ్ల ను వృధాగా వాడుతున్నారని. కేవలం పంటలు రక్షించుకోవడానికి మాత్రమే రైతులు వినియోగించుకోవాలని ప్రతి రైతు పంట కాపాడమే తమ ధ్యేయమని అన్నారు కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న ఎంపీడీవో జి తిరుపతి రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ ఎంపీ ఓ భాస్కర్ ఎంపీటీసీ లు గోపు లావణ్య నారాయణరెడ్డి బోడ కుంటి లక్ష్మీ చిన్నస్వామి నాయకులు బోడ కుంటి శంకర్ గుగులోతు నిమ్మ తిప్పారపు సంపతి సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి నాగపురి రవి తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు

### తెలంగాణలో
# మే13న పోలింగ్

నాలుగో విడుతలో జరుగనున్నాయి. తొలి విడత ఏప్రిల్ 19న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7న మూడో విడత, మే 13న నాలుగో విడుత పోలింగ్, 20న ఐదో విడత, 25న ఆరో విడత, జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ తెలిపారు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులో తెలంగాణ నుంచి ఒక స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుందని ఎన్నికల కమిషన్ వివరించింది.

# ఈడీ కస్టడీలో కవిత..

జారీ చేసింది.కవితకు బుక్స్, స్టేషనరీతో పాటు ఆమె కళ్లద్దాలు అందించాలని ఈడీ అధికారులకు కోర్టు సూచించింది. ఆమె కోరుకునే బంధువులు, లాయర్లను కలిసి మాట్లాడేందుకు అనుమతించాలని ఆదేశించింది. రోజూ సాయంత్రం 6 నుంచి 7 మధ్యలో ఆమె భర్త అనిల్‌తో పాటు కేటీఆర్, హరీష్ రావు, శరత్, శ్రీధర్, ప్రణీత్‌ను కలిసేందుకు అనుమతివ్వాలని ఈడీ అధికారులకు కోర్టు ఆదేశాలిచ్చింది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే కవితను విచారించాలని.. విచారణ మొత్తాన్ని వీడియో రికార్డ్ చేయాలని ఆదేశించింది. న్యాయవాదిని కలిసేందుకు కూడా కవితను అనుమతించాలని చెప్పింది.
మరోవైపు.. అరెస్ట్ సమయంలో, కోర్టులో ప్రవేశపెట్టే సమయంలో కవితకు హైబీపీ ఉండటంతో.. ఆమెకు ఎప్పటికప్పుడూ మెడికల్ ఎగ్జామినేషన్ చేయాలని సూచించారు. ప్రతిరోజు మెడికల్ టెస్టులు చేయాలని చెప్పారు. ఇక.. వీటితో పాటు ఆమె దుస్తులు, భోజనం ఇంటి నుంచి పంపించేలా అనుమతించింది న్యాయస్థానం. అనంతరం.. 23వ తేదీన 12 గంటలకు కవితను కోర్టులో ప్రవేశపెట్టాలని ఆదేశించింది.

## భారీగా నగదు పట్టివేత

**కరీంనగర్, మార్చి 16 (అక్షరం న్యూస్) :**
కరీంనగరంలోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో రూ.6.65 కోట్లు పట్టుబడ్డాయి. హెూటల్, బార్ అండ్ రెస్టారెంట్, సినిమా హాళ్లలో సోదాలు చేశారు. శుక్రవారం అర్ధరాత్రి 1.30 గంటల నుంచి శనివారం ఉదయం వరకు తనిఖీలు కొనసాగాయి. స్వాధీనం చేసుకున్న డబ్బును కోర్టులో డిపాజిట్ చేయనున్నట్లు ఏసీపీ నరేందర్ తెలిపారు....

## సీఏఏపై స్టే విధించండి..

**హైదరాబాద్, మార్చి 16 (అక్షరం న్యూస్) :**
: పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)-2019 అమలుపై స్టే విధించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఇప్పటికే ఈ విషయంలో తాను వేసిన పిటిషన్ పరిశీలనలో ఉండగానే కేంద్రం సీఏఏ అమలుచేయడంపై అయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పిటిషన్ల తుది తీర్పు వచ్చే వరకు సీఏఏ చట్టం- 2024 నిబంధనల అమలుపై స్టే విధించాలని సుప్రీంకోర్టును కోరినట్లు ఆయన తెలిపారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో పోటీ చేస్తుందని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు.

# అకాల నష్టం

వీర్నపల్లి/సిరికొండ, మార్చి 16: రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల్లో శనివారం వడగండ్ల వాన కురిసింది.చాలాచోట్ల పంటలు దెబ్బతిన్నట్టు రైతులు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం అడవిపదిర, వన్‌పల్లి, గర్జనపల్లి, మద్దిమల్లలో వడగండ్ల వాన సుమారు గంటపాటు ఏకధాటిగా కురిసింది.
నిజామాబాద్ జిల్లా సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి, డిచ్‌పల్లి తదితర మండలాల్లో వడగండ్లు కురిశాయి. వడగండ్ల వాన సృష్టించిన బీభత్సానికి కోతకొచ్చిన వరి నేలవాలింది. రాళ్ల వాన ధాటికి ధాన్యం గింజలు రాలిపోయాయి. చేతికొచ్చిన పంటలు నష్టపోయిన రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షానికి నష్టపోయిన తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


## కోడ్‌ను పక్కాగా అమలు చేయాలి

**హైదరాబాద్, మార్చి 16 (అక్షరం న్యూస్) :**
లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున మాడల్ కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర సీఈవో వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. నగదు, మద్యం, తాయిలా పంపిణీపై నిఘా పెట్టాలని సూచించారు. శనివారం సాయంత్రం బీఆర్‌కేఆర్ భవన్ నుంచి రిటర్నింగ్ అధికారులు, జిల్లా కలెక్టర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని, అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగదు రవాణా, బ్యాంకుల నుంచి డ్రా, డిపాజిట్ చేయడంపై నిఘా పెట్టాలని చెప్పారు. తనిఖీలు చేపట్టాలని, రాజకీయ పార్టీల నగదును, ఉచిత బహుమతులు ఇవ్వాలని చూసిన వాటిని సీజ్ చేయాలని సూచించారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడేలా వ్యవహరించవద్దని చెప్పారు. జిల్లా స్థాయిలో ఎంసీసీ అమలుపై రాజకీయ పార్టీలతోనూ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు కోసం ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. సమావేశంలో డీజీపీ రవిగుప్తా, అడిషనల్ సీఈవో లోకేశ్‌కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవో సత్యవాణి, నోడల్ అధికారి మహేశ్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన జలమండలి చేపలు

**హైదరాబాద్, మార్చి 16 (అక్షరం న్యూస్) :**
రూ.లక్ష లంచం తీసుకుంటూ ఇద్దరు జలమండలి ఉద్యోగులు ఏసీబీకి పట్టుబడ్డారు. రెవెన్యూ సర్కిల్ సీజీఎం కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఫైనాన్స్ ఎల్.రాకేష్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సందీప్‌ను అరెస్టు చేశారు. అక్బర్ హుస్సేన్ జలమండలికి నీటి ట్యాంకర్ అద్దెకిచ్చారు. అందుకు సంబంధించి కొన్నాళ్లుగా బిల్లులు రాకపోవడంతో సీనియర్ అసిస్టెంట్ రాకేష్‌ను సంప్రదించాడు. బిల్లులతో పాటు అద్దె రెన్యువల్ చేయాలంటే రూ.లక్ష ఇవ్వాలని రాకేష్ డిమాండ్ చేశాడు. దీంతో అక్బర్ ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఈ మేరకు లంచం డబ్బులను అక్బర్ హుస్సేన్ తొలుత అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సందీప్‌కు అందించాడు. తర్వాత ఆ మొత్తాన్ని రాకేష్ తీసుకొంటుండగా రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వారిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు....

## బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా



హైదరాబాద్ : బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) కి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా చేశారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ అధికారికంగా ట్వీట్ చేశారు. బరువెక్కిన హృదయంతో బీఎస్పీని వీడాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను ఈ సందేశాన్ని టైప్ చేయలేకపోతున్నాను. కానీ కొత్త మార్గంలో వెళ్లే సమయం వచ్చినందున తాను తప్పక టైప్ చేయాల్సి వచ్చింది. దయచేసి క్షమించండి.. తనకు మరో మార్గం లేదు. కొత్త దారి ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులకు అనుగుణంగా కొత్తదారిలో నడుస్తాను. ఇటీవల తెలంగాణలో తీసుకున్న నిర్ణయాలు పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాను. స్వేరోగా తాను ఎవరినీ నిందించను. తనను నమ్మిన వారిని మోసం చేయను. మళ్లీ చెబుతున్నా.. చివరి వరకు బహుజన వాదాన్ని తన గుండెలో పదిలంగా దాచుకుంటాను అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్‌లో పేర్కొన్నారు.
పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడిదుడుకులొచ్చినా ముందుకు సాగాల్సిందే. కష్టసుఖాలు పంచుకోవాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. నిన్న బీఎస్పీ %--% బీఆర్ఎస్ పొత్తు వార్త బయటికి వచ్చిన వెంటనే బీజేపీ ఈ చారిత్రాత్మక పొత్తును భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు (కవిత అరెస్టుతో సహా) చేస్తున్నది. బీజేపీ కుట్రలకు భయపడి తాను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. త ఈ ప్రస్థానాన్ని ఆపలేను అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు

# రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకొని రాజమార్గంలో నిత్యజీవితం గడపాలి

**- తప్పు చేసిన వారు క్షమించమని ధైర్యంగా అడగడంలో తప్పు లేదు**
**-భారతదేశంలోని వివాహ వ్యవస్థకు అత్యంత ప్రాముఖ్యత ఉంది ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ : గొల్లపూడి భానుమతి**
**-ఓర్పు ,సహనం కోల్పోయి చిన్న చిన్న విషయాలకు మహిళలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు**
**- సత్వర న్యాయం కొరకు జాతీయ లోక్ అదాలత్ తోడ్పాటు**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.16/ అక్షరం లీగల్ న్యూస్**
రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకొని రాజమార్గంలో నిత్యజీవితం గడపాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవధికార సంస్థ సెక్రటరీ గొల్లపూడి భానుమతి ఉద్బోధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి , లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవధికార సంస్థ సెక్రటరీ గొల్లపూడి భానుమతి ప్రసంగించారు. కేవలం కోర్టులలోని కేసులను పరిష్కరించడమే, కాకుండా సమాజంలోని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించడానికి కూడా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ తోడ్పాటును అందిస్తుందని , మీ మీ గ్రామాలలో అపరిష్కృతంగా ఉన్న చట్టానికి లోబడి పరిష్కరించడానికి వీలైనటువంటి సమస్యలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి ఒక దరఖాస్తు ద్వారా తీసుకొని వచ్చినట్లయితే వాటి సమస్యలను సానుకూల వాతావరణంలో సత్వరముగా పరిష్కరించడానికి ముందు ఉంటామని తెలిపారు. అదేవిధంగా భారతదేశంలోని వివాహ వ్యవస్థకు అత్యంత ప్రాముఖ్యత ఉన్నదని కానీ ప్రస్తుత రోజులలో మహిళలు సాధించిన ఆర్థిక స్వాలంబన, విద్యాపరంగా సాధించిన పురోగతి ,కోరుకునే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు వేరసి సాధించిన మహిళా సాధికారతలతో ఓర్పు ,సహనం కోల్పోయి చిన్న చిన్న విషయాలకు మహిళలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారని , మునుపెన్నడూ లేనివిధంగా మనోవర్తి (భరణం) కేసులు ,వరకట్న వేధింపుల కేసులు, గృహహింస కేసులు అంటూ నానా రకాల కేసులతో వివాహ వ్యవస్థకు తూట్లు పడుతున్నాయని, మహిళలు సహనానికి ప్రతిరూపాలని, కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేయరాదని వారి పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అయినా ఒక అడుగు వెనుకు తగ్గి , ఓర్పుతో కుటుంబ సభ్యులను కాపాడుకోవాలని, తద్వారా తమ ఇల్లు ,చుట్టూ ఉన్న సమాజం, గ్రామలు ,పట్టణాల, పురోభివృద్ధికై తోడ్పడుతారని హితవు పలికారు. పిల్లలను అనాధ శరణాలయాల పాలు చేరాదని, తల్లిదండ్రులు విడాకులు తీసుకోవడం వల్ల పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని, కొంతమంది తమ పిల్లలను తమ ఊళ్ళలో వదిలి విదేశాలలో ఉద్యోగం చేయడం సరికాదని, తల్లిదండ్రుల ప్రేమాభిమానాలు పిల్లల భవిష్యత్తుకు దోహదపడతాయని, ఉద్బోధించారు. కక్షిదారులందరూ చిన్నచిన్న పరిణామాలకు గొడవలు పడి కోర్టుల చుట్టూ తిరిగి ,తమ విలువైన సమయము, ధనము, ప్రశాంతతను కోల్పోతున్నారని, దరిమిలా తప్పు చేసిన వారు క్షమించమని ధైర్యంగా అడగడంలో తప్పు లేదని, అదేవిధంగా తప్పు చేసిన వారు నీ క్షమించిన వ్యక్తి యొక్క ఔదార్యము వెల్లడవుతాయని , కావున రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకొని రాజమార్గంలో నిత్యజీవితం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే .సాయి శ్రీ, మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.శివ నాయక్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, కొత్తగూడెం డిఎస్పి ఎమ్.డి.అబ్దుల్ రహమాన్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, తోట మల్లేశ్వరరావు, లక్కినేని సత్యనారాయణ , సహాయ కార్యదర్శి కాసాని రమేష్, వన్ టౌన్ ఎస్హెచ్ఓ కరుణాకర్ , 2 టౌన్ ఎస్హెచ్ ఓ రమేష్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ,కక్షిదారులు పాల్గొన్నారు.

# షాడో ఎమ్మెల్యే తమ్ముడికి కోటి రూపాయలకు పైగా వర్కులు కేటాయింపు

**-ఎమ్మెల్యే వార్డు లోనే అభివృద్ధి పనులకు దిక్కు లేదు**
**- రోజులు గడుస్తున్నా ఎమ్మెల్యే ఇంటి లైన్ లో పనులు ప్రారంభించని వైనం బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ మార్చి.16/ అక్షరం న్యూస్**
మండల పరిధిలోని ఎమ్మెల్యే సొంత నివాసం ఉన్న విద్యానగర్ కాలనీలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం ద్వారా ఎమ్మెల్యే లైన్ లో సుమారు 75 లక్షల రూపాయలతో మూడు సైడ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసి రోజులు గడుస్తున్నా పనులు ప్రారంభించలేదని తక్షణమే పనులు ప్రారంభించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి విద్యానగర్ కాలనీ పంచాయతీ లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తూతూ మంత్రంగా శంకుస్థాపనలు చేస్తూ హడావుడి చేస్తున్నారే తప్ప పనులు జరుగుతున్న తీరు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. చుంచుపల్లి మండలంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 35 పనులకు గాను సుమారు 2.17 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయగా అందులో షాడో ఎమ్మెల్యే తమ్ముడికి నిబంధనలకు విరుద్ధంగా కోటి రూపాయలకు పైగా వర్కులు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే సొంత ఇల్లు ఉన్న పంచాయితీలో పనులు ఈవిధంగా సాగుతున్నయంటే నియోజకవర్గంలో పరిస్థితి ఏవిధంగా వుందో అర్ధం చేసుకోవచ్చని దెప్పిపొడిచారు. జిల్లా అదికారులు తక్షణమే స్పందించి ఇటీవల శంకుస్థాపనలు చేసిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భూక్యా శంకర్, కవిత, మాలోత్ దంజ్యా, భారతి, లీలా, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరజీవి పొట్టి శ్రీరాములు

**వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సభలో పాల్గొన్న కొత్వాల**




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.16/ అక్షరం న్యూస్**
ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు సైతం లెక్కచేయని అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పాల్వంచ వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రాణం పోయే వరకు ప్రత్యేక రాష్ట్రము కావాలి అంటూ పోరాటం చేసి, ఆమరణ దీక్ష చేపట్టి, దీక్షలో ప్రాణాలొదిలిన ధన్యజీవి శ్రీరాములు అని కొత్వాల కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పాల్వంచ మండల అధ్యక్షులు చలవాది ప్రకాష్, పట్టణ అధ్యక్షులు తాటికొండ సురేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, బ్యాంకు చారి, సిపిఎం నాయకులు దొడ్డా రవి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గూడెపు శ్రీనివాస్, సెక్రటరీ మహంకాళి సాయి, వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు గుబ్బ దుర్గ, సెక్రటరీ పొన్నూరు శ్రీదేవి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ రేపాక పద్మజ, కంతాల జగదీష్, గాదంశెట్టి కుమార్, పెండ్యాల శేషు, నాంపల్లి వేణు, మానేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన జిల్లా అధ్యక్షుని కలిసిన కోహెడ నాయకులు

కోహెడ/సిద్దిపేట,మార్చి 16(అక్షరం న్యూస్) బిజెపి జిల్లా నూతన అధ్యక్షునిగా నియామకమైన గంగిడి మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా కలిసిన జిల్లా అధ్యక్షుడిని కోహెడ బిజెపి మండలశాఖ పక్షాన శాలువతో మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కోహెడ మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి, నాయకులు నాగు అజయ్ తో పాటుగా బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి బురెడ్డిగారి విభూషన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బురుగు సురేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు. నీలం దినేష్, బిజెపి ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్,యువమోర్చా నాయకుడు ఖమ్మం రిషి, తదితరులున్నారు.



# సీఏఏ పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

**సిఏఏ చట్టాన్ని వ్యతిరేకిస్తూ క్యాబినెట్ లో తీర్మానం చేయాలి**
**మైనారిటీ జిల్లా అద్యక్షుడు :ఎం.డీ.యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.16/ అక్షరం న్యూస్:**
లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా తీసుకువచ్చిన వివాదాస్పద పౌరసత్వ (సవరణ) చట్టం-2019 పట్ల తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తమ వైఖరిని స్పష్టం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్రం తీసుకువచ్చిన ఈ చట్టంతో దేశ సమగ్రతకు విఘాతం కలుగుతుందని, ఇప్పటికే జాతీయ స్థాయిలో పలు వామ పక్ష పార్టీలు దుయ్యబట్టాయన్నారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా 2019లోనే దేశ వ్యాప్తంగా ఆందోళనలు, ఘర్షణలు జరిగాయని ముస్లీంలనే లక్ష్యంగా చేసుకుని, లోక్ సభ ఎన్నికల దృష్ట్యా అఘమేఘాల మీద ఒక ప్రక్క చట్టాన్ని తీసుకురావటంతో పాటు, మరో ప్రక్క ముస్లీంలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, దేశంలోని 18 కోట్ల ముస్లీంలు నిశ్చింతగా ఉండవచ్చుని కేంద్ర హెూంశాఖ సూచించటం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రావాలని ఆకాంక్షించి న ముస్లింలు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకు పట్టం కట్టారని కావున తెలంగాణలో సిఏఏ చట్టాన్ని వ్యతిరేకిస్తూ, అమలు కాకుండా క్యాబినెట్ లో తీర్మానం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.


# అరెస్టులతో కెసిఆర్ కుటుంబాన్ని భయపెట్టలేరు

**- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుంది మాజీ మంత్రి : వనమా**
**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు కు నిరసనగా మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో కొత్తగూడెం లో భారీ నిరసన**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.16/ అక్షరం న్యూస్**
అక్రమ అరెస్టులతో కెసిఆర్ కుటుంబాన్ని భయపెట్టలేరు మాజీ మంత్రి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు కు నిరసనగా మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో కొత్తగూడెంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితకు బిఆర్ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని ,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుంది ,బీజేపీ చేసిన తప్పుడు ఆరోపణలను ఎదుర్కొని సిత్వరలోనే ప్రజల ముందుకు వస్తారన్నారు.
ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ బుక్య సోనా, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, ఎంపీటీసీ కొల్లు పద్మ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు అనుదీప్, మాజీ గ్రంథాలయ కమిటీ సభ్యులు మోరే భాస్కర్, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ (సంపు), బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూసుఫ్, నవతన్, క్లాసిక్ దుర్గ, రతన్ నాయక్, మోతి, తొగర రాజశేఖర్, రాజేంద్రప్రసాద్, దుర్గేష్, హుస్సేన్, దూడల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కి నిధులు మంజూరు చేసినా ఎంపీ బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలిపినా బిజెపి శ్రేణులు



**కోహెడ/సిద్దిపేట మార్చి 14(అక్షరం న్యూస్)**
కోహెడ మండలంలోని 12. గ్రామాలకు వివిధ అభివృద్ధి పనులకు 27.లక్షల ఎంపీ నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన బండి సంజయ్ కి బిజెపి కోహెడ మండలశాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. నిధుల నుండి పెద్ద సముద్రాల వీరభద్రస్వామి టెంపుల్ కు 5.లక్షలు, రజక సంఘం కమ్యూనిటీ హాల్ కు 3.లక్షలు, శనిగరం మున్నూరుకాపు సంఘం కమ్యూనిటీ హాల్ కు 3.లక్షలు వింజపల్లి పెద్దమ్మ గుడి కాంపౌండ్ హాల్ కు 3.లక్షలు కోహెడ, ధర్మసాగర్ పల్లి, తీగలకుంటపల్లి, కాచాపూర్, శనిగరం, తంగాళ్ళపల్లి, బస్వాపూర్, కూరేళ్ల, వింజపల్లి, రాంచంద్రపూర్,వరుకోలు గ్రామాలకు 13. ఐమాస్ లైట్లు ప్రొసీడింగ్ కాపీలను.బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశంతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు ఆయా కుల సంఘాల పెద్దలకు ప్రొసీడింగ్ కాపీలను ఈరోజున కోహెడలో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశం తో పాటుగా పిల్లి నర్సయ్య గౌడ్, బండ జగన్ యాదవ్, చేను తిరుపతి, కెడికే కిష్టారెడ్డి, రామంచ రాంచంద్రరెడ్డి, కంది సత్యనారాయణ రెడ్డి, వేముల రమేష్, బొమ్మడవేని రాజు, దానవేని రమేష్, తుపాకుల రవి, సింగిరాల కుమార్, తదితరులతో పాటుగా వివిధ కుల సంఘాల నాయకులు ఆకుల చంద్రయ్య, కర్ర చిన్న రవీందర్, దర్శనాల తిరుపతి, బండారు ఆగయ్య,కొంపల్లి నాగరాజు, ఉప్పరపల్లి బాలరాజు, రాజు, రవి, సారయ్య, తదితరులున్నారు

# పిడుగు పాటుకు లేగ దూడ మృతి



**కోహెడ/సిద్దిపేట,మార్చి 16(అక్షరం న్యూస్)**
కోహెడ, మండలంలోని కూరెల్ల గ్రామంలో పిడుగు పాటుకు ఓ లేగ దూడ మృతి చెందింది.గ్రామస్తుల వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన ఈగ వెంకటమల్లు అనే రైతు తన వ్యవసాయ బావి వద్ద పశువుల కొట్టంలో పశువులను కట్టేసి ఇంటికి వచ్చాడు.శుక్రవారం రాత్రి ఉరుములతో కూడిన వర్షం కురిసింది.దీంతో పిడుగు పాటుకు లేగ దూడ మృతి చెందింది.ఉదయం రైతు వెంకటమల్లు వెళ్లి చూడగా లేగ దూడ మృతి చెంది ఉండడంతో బోరున విలపించాడు.ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు

# మండలంలోని మరిన్ని గ్రామాలకు నిధులు వచ్చేలా కృషి చేయాలని ఎంపీ కి విజ్ఞప్తి



**కోహెడ/సిద్దిపేట,మార్చు 16(అక్షరం న్యూస్)**
కరోనతో 2.సంవత్సరాలు కేంద్రం ఎంపీ లకు ఎలాంటి నిధులు ఇవ్వకున్న తర్వాత 3.సంవత్సరాలలో ఎంపీ బండి సంజయ్ కోహెడ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి పనులకు 25.కోట్ల 95.లక్షల నిధులను మంజూరు ఇప్పించిన అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి హిందు టైగర్ బండి సంజయ్ కలిసి కృతజ్ఞతలు తెలియజేసి నిధులు రాని మరిన్ని గ్రామాలకు నిధులు వచ్చేల కృషి చేయాలని కోహెడ మండల బిజెపి అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం విజ్ఞప్తి చేశారు.కోహెడ మండలానికి వివిధ గ్రామాలకు ఎంపీ నిధుల నుండి 47.లక్షలు, సి ఆర్ ఐ ఎఫ్ గ్రాంట్ నుండి 18.కోట్లు, పి ఎం జి ఎస్ వై గ్రాంట్ నుండి 7.కోట్ల 8.లక్షలు, ఎస్సి కోట నుండి పీఎం ఏ జె వై స్పెషల్ గ్రాంట్ 20.లక్షలు, ఎంపీ ప్రత్యేక నిధులు ఈజీఎస్ నుండి 20.లక్షలు మొత్తం 25.కోట్ల 95.లక్షలు మంజూరు ఇప్పించిన ఎంపీ బండి సంజయ్ కి కోహెడ మండలశాఖ తరుపున మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, మండల కార్యదర్శి గాజుల వేంకటేశ్వర్లు, బీజేవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి ఎర్రకుంటపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నాగు అజయ్ ఉన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీటీసీ భూమి పూజ



**కోహెడ/సిద్దిపేట,మార్చి 16(అక్షరం న్యూస్)**
కోహెడ మండలం గుండారెడ్డిపల్లి పదవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీటీసీ సుతారి కళ్యాణి కనకరాజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, బిల్ కలెక్టర్ రహీమ్, మాజీ సర్పంచ్ సుతారి కనుకరాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు సింగిరాల కనకయ్య,మాజీ వార్డు సభ్యులు దానవేణి రాజయ్య,రైతు బందు అధ్యక్షులు పిల్లి బాబు, %ఎతీం% యూత్ అధ్యక్షులు కోనవేని కిషన్, వైద్యుల శ్యామ్ కుమార్ ,గొట్ల మల్లయ్య, జాప కొండల్ రెడ్డి, పాశం మల్లారెడ్డి, మద్దెల కిష్టయ్య,నాగిళ్ళ సంపత్ రెడ్డి, కొలాల రామ్ మనోహర్ రెడ్డి,కుంభం చంద్రయ్య, వైద్యుల నర్సయ్య,పెంకర్ల బాలయ్య,నరాల రాజు, జాలిగాం కనకయ్య,పెంకర్ల మల్లవ్వ, ఆనంతారం శ్రీలత మరియు గ్రామస్థులు ఉన్నారు

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణి



**మద్నూర్ /మార్చ్ 16 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
మద్నూర్ కేంద్రంలోని తహసీల్ కార్యాలయం లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేయడం జరిగింది. శనివారం రోజున జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు స్వయంగా ఆయా గ్రామాల వారికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు లబ్దిదారులకు అందజేయడం జరిగింది. చెక్కులు అందుకున్న ఆయా గ్రామ లబ్ధిదారులు ఎమ్మెల్యే కాంత రావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో అవినీతి లేకుండా ప్రజలకు మంచి పాలన అందించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఎవరు కూడా ఇతరులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీయం. రిలీఫ్ ఫండ్ కొరకు మధ్యావర్థులకు ఒక రూపాయి కూడా ఇవ్వరాదని తెలిపారు. ఎవరన్నా కార్యకర్తలు మీ వద్ద పర్సెంటిజీలు అడిగిన వారి యొక్క విషయం నాకు ఫోన్ ద్వారా తెలియజేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంత రావు, గ్రామ పంచాయతీ ఇంచార్జ్ ప్రత్యక అధికారి డాక్టర్ విజయ్ బండివార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంఘమేశ్వర్, మాజీ సర్పంచ్ ధరస్వార్ సాయిలు, చౌలవార్ హన్మాండ్లు, గడ్డం లక్ష్మణ్, కుషాల్ రచ్చ, , గంగాధర్ (తడుగుర్ ), సాయి పటేల్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ కమిషన్ సభ్యుడు రామచందర్‌కు కాంట్రాక్ట్ కార్మికుల సన్మానం

**జ్యోతి నగర్ మార్చ్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి లో బిఎంఎస్ అనుబంధ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులుఎం.ఎస్ త్రిదండపాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు వడ్డేపల్లి రామ్ చందర్ ని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించినందున శాలువాతో సత్కరించారు. శనివారం మిలీనియం హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజికవేత్త డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య కూడా వడ్డేపల్లి రామచంద్రన్ ను శాలువాతో సత్కరించారు.



# పట్నం నుండి పల్లె కు.డాక్టర్లు

## .సదాశయఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఓదెల/ పెద్దపల్లి మార్చి 16 (అక్షరం న్యూస్) వైద్యమో నారాయణ అని పట్నం వెంట పెద్దపెద్ద ఆస్పటల్ వెంబడి తిరిగే ప్రజల కోసం సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు శనివారం అప్పడిపల్లి గ్రామానికి వచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు

ఈ సందర్భంగా ఇందులో భాగంగా దాదాపు 110 మందికి ఈసీజీ షుగర్ టెస్ట్ బి పి పరీక్షలు ఉచితంగా చేసి దానికి అవసరమైన మందులు అందజేసిన మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ హర్షిత్ కుమార్ వీఆర్వో శ్రీనివాస్ ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నూతనంగా వచ్చిన ఎంపీఓ భాస్కర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ సదా ఆశయ ఫౌండేషన్ అవయవ శరీర దానాలు నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని మానవ శరీరం చాలా విలువైనదని మృతి చెందిన తర్వాత కూడా మన శరీర అవయవాలు ఎంతోమంది. కి పునర్జన్మను ఇస్తున్నాయని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ హర్షిత్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఉంటూ బిజీబిజీగా గడిపే మాకు పల్లెలకు వచ్చి పద్య శిబిరం పెట్టడం పేదలకు వైద్యం అందించడం చాలా ఆనందంగా ఉందని ప్రశాంతమైన వాతావరణంలో మంచి కార్యక్రమానికి మాకు ఈ అవకాశం కల్పించిన సదాశివ ఫౌండేషన్ సభ్యులకు అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచి కోమలత శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు



అన్నారు అదేవిధంగా ఇదే అబిడి పల్లె గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం చేసి అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోమల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సదా ఆశయ ఫౌండేషన్ అవగాహన సహకారంతో గ్రామంలో నేత్ర అవయవ దానాల పై చైతన్యమైన ఊరు ప్రజలు నేత్రదానానికి ముందుకు రావడం వలన ఈ విషయం మీడియా ఎంతో ముందుకు తీసుకెళ్లి రాష్ట్రాలకు పరిచయం చేసిందని గ్రామ ప్రజల ఆరోగ్య దృష్ట్యా సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి అన్ని పరీక్షలు చేసి వాటికి సరిపడా మందులు అందించినందుకు వారికి మా గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఈ కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రవణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు భీష్మ చారి మండల అధ్యక్షులు డాక్టర్ వేణు గ్రామ సెక్రెటరీ యాసిన్ మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి వార్డు సభ్యులు తిరుపతి జింకిరి కోమల సంతోష్ తోపాటు సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఎన్నో ఏళ్లుగా ఉంటున్న కార్మికుల క్వార్టర్లను కూల్చివేస్తే సహించం.

**క్వార్టర్లను కూల్చివేసి షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయమని చెప్పింది ఎవరు? ఎమ్మెల్యే ఆదేశిస్తే మీరు ఎలా చేస్తారు. పోచం మైదానంలో సింగరేణి విలువైన స్థలాన్ని అక్రమంగా ధనవంతులు కట్టిన భవంతులు మీకు కనిపించట్లేదా. మగాళ్ళు అయితే షాపింగ్ కాంప్లెక్స్ ను తెరిపించండి.**

**హెచ్ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ తోట వేణు క్వార్టర్ల బాధితులు.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్:**

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని సింగరేణి క్వార్టర్లను ఏ చట్టబద్ధత తో కుల్చివేస్తున్నారని క్వార్టర్లను కూల్చి రోడ్డు వెడల్పు చేసి ధనవంతులకు అప్పజెప్పడానికి షాపింగ్ కాంప్లెక్స్ కట్టమని ఎవరు చెప్పారని ఎమ్మెల్యే ఆదేశిస్తే సింగరేణి ఆర్జీ వన్ అధికారులు నోటీసులు పంపించి రోడ్ల వెడల్పు క్వాటర్ల కూల్చివేత ఎక్కడి న్యాయం అని కార్మికుల జోలికి వస్తే ఊరుకునేది లేదని మగాళ్ళు అయితే పోచం మైదానంలో అక్రమంగా కట్టుకున్న సింగరేణి స్థలాన్ని కాపాడి వాటిని కూల్చివేసి షాపింగ్ కాంప్లెక్స్ ను తెరిపించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఆర్ జీ వన్ నాయకులు తోట వేణు సింగరేణి క్వార్టర్ల బాధితులు ధ్వజమెత్తారు శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం పై ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఏ ప్రాతిపదికన క్వాటర్లను కూల్చివేసి షాపింగ్ కాంప్లెక్స్ కడుతున్నారని మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ తీర్మానం ఉందా వరంగల్ ఆర్సీఎం అనుమతి ఉందా ఏ చట్టబద్ధతతో కూల్చివేస్తున్నారు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు సింగరేణి ఆర్జీవన్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. క్వార్టర్ల కూర్చివేత నిలిపివేయకుంటే దశలవారీగా ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తామని సింగరేణి భవన్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో రియాజ్ అహ్మద్ తో పాటు తోట వేణు జక్కుల కనకయ్య సింగరేణి క్వార్టర్ల బాధితులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపినిచేసిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహబూబాబాద్ జిల్లా గంగారం మార్చి 16(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూపాయలు 198500 ఒక లక్ష తొంబ్బయి వేల ఐదు వందల రూపాయలను పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ శ్రీమతి అనసూయ సీతక్క గారి అదేశం తో కామారం చాట్ల సమ్మయ్య గారికి 49000/- రూపాయలు, నర్సుగూడెం యాప సారయ్య గారికి 60000/- రూపాయలు, జంగాలపల్లి ధనసరి రాజశేఖర్ గారికి 22000/- రూపాయలు, గంగారం చింత సంపత్ గారికి 45000/- రూపాయలు, బి. చిట్టిబాబు గారికి 22500/- రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులు పంపిని చేసిన గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సువర్ణపాక సరోజన జగ్గారావు జడ్పీటీసీ ఈసం రమ సురేష్ వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర పోతయ్య ఈకార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ధనసరి సారయ్య మహిళ అధ్యక్షురాలు ఈసం నర్సక్క రమ వీరాస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి తిథి రోజే 85 ఏళ్ల వృద్ధుడు ఆత్మహత్య



**జ్యోతి నగర్**
**మార్చ్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**

తన తండ్రి తిథిని పురస్కరించుకొని గుడికి వెళ్లి బియ్యం దానం చేసి వచ్చిన ఆ 86 ఏళ్ల వృద్ధుడు తన మనసులో కలిగిన చెప్పలేని ఆవేదనతో జీవితం పై విరక్తి పొంది ఇంట్లో ఉరి పోసుకొనిఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానిక అన్నపూర్ణ కాలనీలో విషాదాన్ని కలిగించింది. ఎన్ టి పి సి ఎస్ ఉదయ్ కిరణ్ కథనం ప్రకారంస్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన బచ్చు నారాయణ 85 సంవత్సరాలు అనే వృద్ధుడు శుక్రవారం రోజున అతడి కొడుకు కోడలు హైదరాబాద్ కి ఫంక్షన్ కి వెళ్లడంతో ఇంటి వద్ద ఉన్న మృతుడు తన తండ్రి చనిపోయిన తిథి సందర్భంగా గుడికి వెళ్లి బియ్యం దానం ఇచ్చి తిరిగి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి ఆ తర్వాత వృద్ధాప్యంతో ఒంటరితనం భరించలేక జీవితంపై విరక్తి చెంది లోపటి వైపు గడియ పెట్టుకొని ఇంట్లోనే సీలింగ్ కి పెద్ద తువ్వల తో ఉరివేసుకొని చనిపోయినాడు . ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి మృతుడు కొడుకు ఇంటి పక్క వారికి చెప్పగా వారు ఇంటి వెనక ద్వారా లోపల చూసేసరికి చనిపోయి ఉన్నాడు. మృతుడి కొడుకు బచ్చు శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# అంబేద్కర్ భవన నిర్మాణం..చిరకాల స్వప్నం నెరవేరుతున్న వేళ...

## - ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్...

**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 16/అక్షరం న్యూస్:-**

కేసముద్రం మండల ప్రజల 25 సంవత్సరాల చిరకాల స్వప్నం అంబేద్కర్ భవనమని,అన్ని వర్గాలకు దిక్సూచిగా నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.శనివారం నాడు కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు..మండలంలోని అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని ప్రజలు గత 25 సంవత్సరాలుగా కలలు కంటున్నారని తెలిపారు.గత పాలకులు గత ప్రభుత్వం అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలనే శ్రద్ధ చూపలేదని విమర్శించారు.అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టడం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,నిరు పేదలకు ఉపయోగపడే ఫంక్షన్ హాల్ భారీ ఆర్థిక వెసులు బాటుతో అందుబాటులో ఉంటుందన్నారు.ఈ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ద్వారా ప్రస్తుతం పది లక్షలు మంజూరు చేశామని, భవిష్యత్తులో మీ అందరి సహకారంతో అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి చేసుకుందామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు గంట సంజీవ రెడ్డి,పిసిసి సభ్యులు దస్రు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు,మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,అమీనాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ సుధాకర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి నిరుటి సామెలు,జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణ మూర్తి,రాష్ట్ర నాయకులు తప్పెట్ల వీరన్న,మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వల్లంధస్ రవి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్పుగొండ ఏలీయా,మండల ప్రధాన కార్యదర్శి నాగెల్లి శ్రీనివాస్,అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,రావుల మురళీ,దామరకొండ ప్రవీణ్ కుమార్,అమీనాపురం గ్రామ మాజీ



సర్పంచ్ పురం రాజమణి రమేష్,బట్టు శ్రీను,సమ్మి గౌడ్,ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్,సిపిఎం మండల నాయకులు జయరాజు,వి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు పోలేపాక నాగరాజు,వి.హెచ్.పి.ఎస్ జిల్లా నాయకులు ఈర్య నాయక్,సీనియర్ నాయకులు సొమారపు మదార్,గుజ్జునూరి బాబు రావు,మంద సాయి బాబా, అన్నేపాక వెంకన్న,మిట్టగడుపుల ఆదాం,దండు శ్రీను,మిట్టగడుపుల బిక్షపతి,పండుల ఆనంద్,చింతకుంట్ల యాదగిరి,జల్లే యాకాంబ్రం,ఇస్సంపల్లి మల్లయ్య,మిట్టగడుపుల మహేందర్,తుంపిల్ల వెంకన్న,పానుగంటి సుధాకర్,ఎమ్మార్పీస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్,ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు బిర్రు యుగెందర్ మాదిగ,అంబేద్కర్ సంఘం అమీనాపురం గ్రామ అధ్యక్షుడు దండు యాకయ్య,కేసముద్రం స్టేషన్ పట్టణ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను,మండల ఉపాధ్యక్షులు గద్దల యాకస్వామి,కోశాధికారి మిట్టగడుపుల యాకయ్య,విలేజ్ కేసముద్రం అధ్యక్షులు వల్లందాసు శ్రీనాథ్,మండల నాయకులు జల్లంపల్లి సుధాకర్,ప్రేమ్ కుమార్ మరియు వివిధ రాజకీయ పార్టీల,కుల సంఘాల నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...

# కేటీఆర్ ఇలాకాలో బిఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద "దెబ్బ"

## -పార్టీని వీడిన ముగ్గురు కౌన్సిలర్లు ఒక అర్బన్ బ్యాంక్ డైరెక్టర్



**రాజన్న సిరిసిల్ల/సిరిసిల్ల అర్బన్/ మార్చి 16 (అక్షరం న్యూస్)**

సిరిసిల్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఇలాకాలో బిఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగిలింది. సిరిసిల్ల పట్టణానికి చెందిన ముగ్గురు మున్సిపల్ కౌన్సిలర్లు నేరెళ్ల శైలజ, కురిక్యాల రవికుమార్, వేముల రవి ఒక అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో తాము స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచామని గెలిచిన తర్వాత అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ వద్దకు వచ్చి మా పార్టీలో చేరితే మీకు అన్ని విధాల బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు సహకరిస్తామని అన్నారు. వారి మాట నమ్మి బిఆర్ఎస్ పార్టీలో చేరాము కానీ ఈ నాలుగు సంవత్సరంలలో తమ వార్డులకు సరిగా నిధులు కేటాయించక అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. అనేకసార్లు కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని మండిపడ్డారు. అందుకే మా వార్డు ప్రజల అభిప్రాయం మేరకే పార్టీకి రాజీనామా చేశామని పేర్కొన్నారు. వీరు కాంగ్రెస్ పార్టీలో చేయబోతున్నారని సమాచారం.

# ఎన్టిపిసి ఎస్సి ఉద్యోగులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు సమీక్ష సమావేశం

**జ్యోతి నగర్ మార్చి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ శనివారం ఎన్టిపిసి మిలీనియం హాల్లో ఎన్టిపిసి రామగుండంలో పనిచేస్తున్న ఎస్సీ ఉద్యోగుల సమస్యలపై సమీక్ష జరిపారు ఎస్సీ ఉద్యోగులు అధికారులు ఈ సమావేశంలో హాజరై తమ కష్టసుఖాలను వివరించారు తమకు సరైన ప్రమోషన్లు రావడంలేదని ఈ సిక్స్ వరకే రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని అన్నారు భూ నిర్వాసిత ఉద్యోగులు మాట్లాడుతూ తమకు డబ్ల్యూ 0 నుంచి డబ్ల్యూ 11 వరకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని అన్నారు ఎస్సీ ఉద్యోగులకు త్వర త్వరగా ప్రమోషన్ ఇచ్చే విధానాన్ని అమలు చేయాలని కోరారు. సర్వీస్ ఉన్నప్పటికీ చదువు లేదని కొందరికి ప్రమోషన్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం ఎస్సీ కమిషన్ సభ్యులు రామచంద్ర మాట్లాడుతూ ఎంపీటీసీ యాజమాన్యం సక్రమంగా రిజర్వేషన్ అమలు చేసేలా చూస్తానని అన్నారు సూత్రం ప్రకారం తమకు రావాల్సిన హక్కులు సమగ్రంగా నివేదికతో రావాలని కోరారు ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ రాథోడ్ కార్యదర్శి మహేందర్ మాజీ అధ్యక్షులు జేబీ సుధాకర్ సంజీవరావు బైరం సతీష్ మెరుగు రాజా నరసయ్య కిషోర్ త్రివేదియా లైజాన్ ఆఫీసర్ రవి సభావతి తదితరులు ప్రసంగించారు. మిలీనియం హాల్లో రాష్ట్రపతి ప్రధాని అంబేడ్కర్ చిత్రపటాలు పెట్టకపోవడంపై జాతీయ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది వెంటనే ఎన్టిపిసి అధికారులు ఉరుకుల పరుగులపై మూడు చిత్రపటాలు తెచ్చి మిలీనియం హాల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు.




# ఐఎల్ఓ సబ్ కమిటీ సమావేశానికి ఇండోనేషియా వెళుతున్న బాబర్ సలీం



**జ్యోతి నగర్ మార్చ్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐ ఎల్ ఓ) సబ్ కమిటీ సమావేశం ఏప్రిల్ 16 నుంచి 19 వరకు ఇండోనేషియా దేశం రాజధాని జకార్త లో నిర్వహిస్తున్నారు. ఈ సబ్ కమిటీ లో దక్షిణ భారత నుంచి ఐ ఎన్ టి యు సి తరఫున ఆల్ ఇండియా ఎన్ టి పి సి వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బాబర్ సలీం పాషా మొట్ట మొదటిసారి హాజరవుతున్నారు. భారతదేశ నుంచి ఐదు జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు 187 దేశాల నుంచి ఎంపికైన ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి జీవిత విధానం.. ఉద్యోగ రక్షణ జీవన ప్రమాణాల మెరుగుదల ఉద్యోగానంతరం జీవితం తదితరాంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఎజెండా తయారు చేస్తారు. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ అయిన ఐ ఎల్ ఓ 112వ సదస్సు జెనీవా నగరంలో నిర్వహిస్తున్నారు. సంఘటిత అసంఘటిత కార్మిక రంగంలో వస్తున్న మార్పులు పెరుగుతున్న ధరలను అనుసరించి వారికి పెరిగే జీతాల విషయమై చర్చిస్తామని బాబర్ సలీం పాషా అన్నారు

# కవిత అరెస్టును నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన...



**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 16 (అక్షరం న్యూస్)**

ఎమ్మెల్సీ కవితను కక్షపూరితంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మండిపడ్డారు.రాజకీయ లబ్ధి కోసం బిజెపి, కాంగ్రెస్ పార్టీ లు ఆడుతున్న ఒక డ్రామా అని విమర్శించారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కవిత అరెస్టుకు నిరసనగా నల్లబ్యాడ్జిలతో ధర్నా చేపట్టారు.ఈ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీపై బిజెపి కాంగ్రెస్ పార్టీ లు బురదజల్లే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు.కావాలనే కక్షపూరితంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.రాజకీయ లబ్ధి కోసం కేసులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.వెంటనే ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు...

# ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత కొత్తగూడెం స్కూల్ నందు పరీక్షా కిట్లు పంపిణి

**-విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి :**
**-సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య...**
**-ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సిహెచ్ శ్రీకాంత్, కోడూరు నగేష్ ను అభినందించిన జనరల్ మేనేజర్ కే.బసవయ్య...**




**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/మార్చి16/అక్షరంన్యూస్ :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని (పాత కొత్తగూడెం లోని తెలంగాణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల) లో పదో తరగతి విద్యార్థులకు ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం ఆధ్వర్యంలో శనివారం పరీక్ష కిట్లు అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య హాజరై విధ్యార్థులకు పరీక్ష కిట్లు అందజేశారు. ఈ సంధర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య మాట్లాడుతూపేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, జామెట్రీ కిట్‌లు అందజేయడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని కోరారు. యువత ఇటువంటి సామాజిక కార్యక్రమాలలో ముందుండాలి అని, విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహను అలవర్చుకోవాలని సూచించారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం వ్యవస్థ వ్యవస్థాపకుడు సిహెచ్ శ్రీకాంత్, స్పాన్సర్ కోడూరు నగేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీ లక్ష్మి, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ మెరుగు చింటేశ్వర్, స్పాన్సర్ కోడూరు నగేష్, ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఉదయ్, కౌశిక్, శ్యామ్,జయంత్, శివ , చింటూ, బిట్టు , నిఖిల్, వంశీ, సమీర్, ఉపాధ్యాయ బృందం వనిత, మాధవి లత, రమేష్, హాఫీజున్, వీరూ నాయక్, భ్రమరాంబ దేవి, రూప, వాణి,జ్ఞాన కుమారి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును నిరశిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మార్చి 16 అక్షరం న్యూస్ /

..నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు భగ్గుమన్న నర్సంపేట నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్టు చేయడం రాజకీయ దుశ్చర్యలో భాగమేలినర్సంపేట పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.ు లిక్కర్ స్కాం కేసులో సంబంధం లేని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఈడి అధికారుల అక్రమ అరెస్టును నిరశిస్తూ నర్సంపేట బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణం లోని అమరవీరుల స్థూపం దగ్గర కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.లిఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశిస్తూ నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు నమాల సత్యనారాయణ మాట్లాడుతూ:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రెండు జాతీయ పార్టీల లోపాయికారి ఒప్పందం మేరకు అధికార పార్టీలకు చెంచాలుగా ఉన్న ఈడి అధికారులు లీగల్ ప్రొసీజర్ ను పరిగణనలోకి తీసుకోకుండా ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని అన్నారు.దీన్ని రాజకీయ దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. వెంటనే కవిత నీ విడుదల చేయకుంటే..ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం అని అన్నారు..ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోమండ్ల జయ గోపాల్ రెడ్డి , బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్,బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్స్ దేవోజు తిరుమల సదానందం,బాణాల ఇందిరా రాంబాబు, నాగిషెట్టి పద్మ ప్రసాద్,రామసహాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, మాదన్నపేట మాజీ సర్పంచ్ మోలుగురి చంద్రమౌళి, నాగుర్లపల్లి మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి,నర్సంపేట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇర్ల నర్సింహా రాములు,బిఆర్ఎస్ పట్టణ పార్టీ నాయకులు రావుల సతీష్,బిరం నాగిరెడ్డి,మద్దెల సాంబయ్య గౌడ్,పెండ్యాల యాదగిరి,సంపంగి సాలయ్య, పోతరాజు బాబు,పైసా ప్రవీణ్, ఎండీ ఇర్ఫాన్,దండిగా రమేష్,పేరుమండ్ల ప్రభాకర్, చిన్నపెల్లీ నర్సింహం,అలకుంట మురళి,నల్ల రవీందర్,మహిళ నాయకురాలు వాసం కరుణా, ఉమరాని, బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తున్న దుకాణాల లో తనిఖీలు



**9వేల జరిమానా విధించిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్:నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల క్రయ విక్రయాలను జరుగుతున్న దుకాణాలను గుర్తించడానికి శనివారం రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి. హెచ్. శ్రీకాంత్ ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్,కళ్యాణ్ నగర్ లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో 50 కిలోల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకోవడంతోపాటు ఆయా దుకాణాల నిర్వాహకుల నుండి మొత్తం రూ.9000/-లు జరిమానా గా వసూలు చేశారు.ఈ తనిఖీలలో హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం,ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తోపాటు నగర పాలక సంస్థ సానిటరీ సూపర్ వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్‌పై కక్షపూరితంగా వ్యవరిస్తుంది

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్:

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్టంలో బిఆర్ఎస్ పార్టీ ని లేకుండా చేయాలని కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు.బీ ఆర్ ఎస్ పార్టీ పిలుపు లో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.నల్ల జెండాలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రశ్నించే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈశ్వర్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిజెపి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని అరెస్టు చేసిన కవితను బే షరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పెంట రాజేష్,కల్వచర్ల కృష్ణ వేణీ,జనగామ కవిత సరోజినీ,కన్నూరి సతీశ్ కుమార్,నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,బోడ్డు రవీందర్,బోడ్డుపల్లి శ్రీనివాస్,నూతి తిరుపతి,జహిద్ పాషా,చల్లగురుగుల మెగిళి,పిల్లి రమేష్,మేతుకు దేవరాజ్,చల్లా రవీందర్ రెడ్డి,ఆడప శ్రీనివాస్,అచ్చే వేణు, అందె సదానందం,తోకల రమేష్,జడ్సన్ బుర్ర శంకర్ గౌడ్,జక్కుల తిరుపతి,నిజామ్దీన్,మహంకాళీ అంజయ్య,అల్లం అయులయ్య,బాలరాజు,ప్రభంజన్ రెడ్డి,శరత్,చింటూ,ప్రశాంత్,పవన్, సారయ్య,చిట్టవేని వేణు,ముద్దసాని సంధ్యా రెడ్డి,గుర్రం పద్మ,రామకృష్ణ బొల్లం రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

- మంత్రి పొంగులేటి
- నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మర్చి 16/ అక్షరం న్యూస్ :/

చెప్పిన ప్రతి మాట ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువుమదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ఐదు గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక మరో హామీని కూడా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లోఎంపీపీ వజ్జ రమ్య, శాఖమూరి రమేష్ నెల్లూరి భద్రయ్య కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న వెన్నపూసల సీతారాములు కొడాలి గోవింద రావు అరేకట్ల గురవయ్య ఈపూరి శ్రీనివాస రెడ్డి రాము బట్ట పోతుల కపుల్లయ్య సైదులు వెంకటేశ్వరరావు అంజని నాగరాజు, రమేష్ కట్టేకొల సుధాకర్ మైసా శంకర్ బొడ్డు బొందయ్య మదార్ శ్రీను రామారావు సుభాని తదితరులు ఉన్నారు.

## ఆర్.జి 1 ఏరియాలో 35 ఎంఎల్.డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల భూమి పూజ



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్:

ఆర్ జి ఏరియా1 లో 35 ఎంఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్ల భూమి పూజ కార్యక్రమం శనివారం రామగుండం ఏరియా%--%1 గోదావరిఖని, జిడికే 1,3 ఇంక్లైన్ ఫ్యాన్ హౌస్ సమీపంలో "35 ఎల్ ఎం డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల" నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి భూమి పూజ లో ఆర్జీ%--%1 జియం చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ భూమి పూజ కార్యక్రమానికి సింగరేణి సంస్థ డైరెక్టర్ (అఫరేషన్ అండ్ పా) యన్.వి.కే శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి భుమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి యన్.వి.కే శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల సంక్షేమాన్ని ధృష్టి లో పెట్టుకొని సింగరేణి క్వార్టర్లకు శుద్ధమైన త్రాగు నీటిని అందించుటకు ఖర్చుకు వెనుకాడకుండా 18 కోట్ల రూ.లతో వ్యయంతో 35 ఎం ఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల నిర్మాణం చేయటం జరుగుతుంది.రామగుండం ఏరియా-1 గోదావరిఖనికి 20 ఎం ఎల్ డి కెపాసిటీ,ఆర్జీ-2,3,15 ఎం ఎల్ డి కెపాసిటీ రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌లను ఒక సంవత్సరం కాల వ్యవధిలో పూర్తి చేయుటకు %వీ/ం% కె.భూపాల్ ఇంజినీర్స్,కాంట్రాక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్ట్ ఒప్పందం చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి దానిని సివిల్,మెకానికల్,ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటల్ యాక్సెసరీస్,ఇంటర్‌కనెక్టింగ్, పైప్‌లైన్స్,లాబొరేటరీ వంటి ఇతర మౌలిక సదుపాయాలు పక్క భవనం మొదలైనవి ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు.త్వరిత గతిన పనులను పూర్తి చేసి సింగరేణి కాలనిలకు సురక్షిత త్రాగు నీరు అందించటం జరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సివిల్ జియం సూర్యనారాయణ,ఎస్సీ డబ్ల్యూ యు (ఏ ఐ టి యు సి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సింగరేణి సి.ఎం.ఓ.ఐ.ఎ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు,కార్పొరేటర్లు మహంకాళి స్వామి,బొంతల రాజేష్,ధాతు శ్రీనివాస్,సి.ఎం.ఓ.ఐ.ఎ ప్రసిడెంట్ మల్లేష్,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, యస్.ఒటు జియం రాంమోహన్,ఏజీయం పర్సనల్ సిహెచ్.లక్ష్మి నారాయణ,ఎజియం సివిల్ నాగేశ్వర్ రావు,ఏరియా ఇంజనీరు రాంమూర్తి,ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్,ఏజెంట్స్ సైదులు,శ్రీనివాస్,సీనియర్ పిఒ బంగారు సారంగాపాణి తదితరులు పాల్గోన్నారు.

## చిన్నారి సాత్విక ను ఆశీర్వదించిన సమ్మి గౌడ్...



మహబూబాబాద్/కేసముద్రం/మార్చి16/అక్షరం న్యూస్:-కేసముద్రం మండలం బేరువాడ గ్రామానికి చెందిన ముదిగిరి సాంబయ్య సుమలత దంపతుల కుమార్తె సాత్విక నూతన వస్త్రఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల నాయకులు,సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం నాడు హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారి సాత్వికకు నూతన వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య,చిలువేరు సాయి గౌడ్,సంపత్,కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి,ఓబిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ల సంపత్,వీరేందర్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసన...



కరీంనగర్/సైదాపూర్,మార్చి16(అక్షరం న్యూస్):భారత జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య,వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి,సహకార సంఘం అధ్యక్షుడు బిల్లా వెంకటరెడ్డి,ఎంపీటీసీ తోంటఓదెలు,మాజీ సర్పంచులు చంద శ్రీనివాస్,కొండ గణేష్,కొత్త రాజిరెడ్డి,మండల కొప్షన్ సభ్యులు ఎండీ ఇమామ్,బిఆర్ఎస్ రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి చెలమల్ల రాజేశ్వర రెడ్డి,సహకార సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్,బారస గ్రామ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్,అయిలయ్య పొడిశెట్టి శ్యామ్, సంపత్,సీనియర్ నాయకులుతిరుపతి గౌడ్, మోహనరావు,రవీందర్ గౌడ్,రజనీకాంత్.నరసింహ చారీ,చాడ ఆదిరెడ్డి,గుళ్ళ అశోక్,సురేశ్ అనీల్,కొమరయ్య,జైపాల్,నిఖిల్ నరేష్,చింతల రవీందర్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్ జి 1 ఏరియాలో15 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేత...



ఆర్ జి 1జిఎం చింతల శ్రీనివాస్.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్:

ఆర్ జి 1 జీఎం కార్యాలయంలో శనివారం మెడికల్ ఇన్ వాలిడేషన్,చనిపోయిన ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగుల డిపెండెంట్స్ 15 మందికి కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు ఆర్ జి 1 జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సంధర్భాన్ని పురస్కరించుకొని ఆర్జీ-1 జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సి అండ్ ఏం.డి. ఎన్.బలరాం ఐ ఆర్ ఎస్ చొరవతో త్వరిత గతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని అన్నారు. మెడికల్ బోర్డ్ కు దరఖాస్తు చేసున్న వారు వెంటనే అన్ ఫిట్ అవటం ఆ వెంటనే వారి కుటుంబ సభ్యుల లో డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించటం త్వరిత గతిన అవుతుందని అన్నారు.ఇందులో ఒక్కరు మహిళ,14 మంది పురుషులు ఉన్నారు.వీరికి ఆర్ జి 1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు.జాయిన్ కాబోవు ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడా లని తెలిపారు.సింగరేణి భవిష్యత్ యువ ఉద్యోగుల చేతులలో ఉందని అన్నారు.ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని,అదే విధంగా ఇట్టి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి,తండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం రామ్ మోహన్,ఏజీఎం పర్సనల్ సి.హెచ్ లక్ష్మి నారాయణ,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సి.ఎం.ఓ.ఐ.ఎ ప్రసిడెంట్ మల్లేష్, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్,డిప్యూటీ సుపరిడెంట్ మల్లీశ్వరి ఇతర అధికారులు పాల్గోన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలించండి బాలికలను రక్షించండి




కరీంనగర్/సైదాపూర్,మార్చి16(అక్షరం న్యూస్):బాల్య వివాహాలను నిర్మూలించండి బాలికలను రక్షించండి అంటూ నినాదాలు చేస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు.శనివారం మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బాల్యవివాహాలు నిర్మూలించండి బాలికలను రక్షించండి,పచ్చదనము పరిశుభ్రత,ప్రగతికి మెట్లు పచ్చని చెట్లుఅంటూ వీధి వీధిలో తిరుగుతూ నినాదాలు చేస్తూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గబ్బేటితిరుపతి,కోఆర్డినేటర్ పోరెడ్డి హరీష్,అధ్యాపకులు, రజిత,కోమల,అశోక్,అజయ్, పంచాయతీ సెక్రెటరీ గాజుల శ్రీలక్ష్మి,మాజీ సర్పంచ్ కాగిత రాములుతోపాటు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మైనింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని మేనేజర్ కు మెమోరాండం అందజేత

రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 16 అక్షరం న్యూస్ :



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మైనింగ్ స్టాఫ్ సమస్యలు ప్రమోషన్ పాలసీ విధానం, క్యాడర్ స్కీం లను పరిష్కరించాలని అలాగే జూనియర్ మైనింగ్ ఆఫీసర్( జే ఎం ఓ )ఇంటర్నల్ ఎగ్జామ్ కి పోయే మైనింగ్ స్టాఫ్ కీ ఏ 1 లో ఎలాంటి సీనియార్టీ అవసరం లేకుండా అనుమతి ఇవ్వాలని శనివారం ఆర్జి 3 లోని ఓసిపి 2 గని మేనేజర్ కె.వి.రామారావు కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మైనింగ్ స్టాప్ నాయకులు బత్తుల రమేష్, మహేష్ని వెంకటేశం, కాశిపేట వెంకటస్వామి, సాదిక్, కుమారస్వామి, కే కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఉప సర్పంచ్ సలీం



మద్నూర్ /మార్చ్ 16(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం సుల్తాన్ పేట్ గ్రామంలో బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు అబ్బు తెలిపారు. శనివారం రోజున మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు బాబు పటేల్, మాజీ ఉప సర్పంచ్ షేక్ సలీమ్, మాజీ వార్డు మెంబర్లు, గ్రామ యువకులు ఎమ్మెల్యే కాంత రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ప్రవేశం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలో స్వాగతం పలికారు.మాజీ ఉప సర్పంచ్ యువ నాయకుడు సలీమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కొరకు ఆలోచించే నైతిక సిద్ధాంతాలు కలిగిన జాతీయ పార్టీలో మా గ్రామ ప్రజలు, యువకులు స్వయంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు. గత పాలన లో గ్రామంలో అభివృద్ధి పనులు లేక ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు నాయకత్వంలో గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడటానికి సిద్ధంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. గ్రామాలకు ఇప్పటికి మంచి నీటి వ్యవస్థ కల్పించకపోవడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు ముఖ్యంగా మంచి నీటి వ్యవస్థ, మురికి కాలువల పరిశుభ్రత, సిసి రోడ్ల వ్యవస్థ, ప్రభుత్వ పాఠశాలలో గ్రామ పేద వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయుల ద్వారా ప్రవేటు కంటే దీటుగా వారికి విద్య అందిస్తేయ్ గ్రామాలు ఎప్పటికి సస్యాశామాలంగా అభివృద్ధి పయనంలో ఉంటాయని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రజలు మార్పును కోర్కోవడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి 3 నెలల పాలనలో ఇచ్చినటువంటి పూర్తి స్థాయి హామీలు,1) మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం, 2) ప్రతి కుటుంబానికి అత్యవసరం అగు గ్యాస్ 500 రూపాయలకే పంపిణి, 3) ప్రతి పేదింటి ఇంట్లో ఎల్లప్పుడూ వారి యొక్క ఇల్లు ప్రకాశంతంగా మెర్చే విధంగా ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత 0 బిల్ అమలు, 4)ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటానికి వారికి ప్రవేటు ఆసుపత్రులలో తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఉచిత వైద్య సేవాలు ప్రారంభం. 5) ఎన్నో ఏండ్ల నుండి ఎదురు చూస్తున్న నిరోద్యోగ వారికి మెగా డియస్సి ద్వారా సుమారు 11 వేల ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల సంక్షేమనికి కృషి జరుగుతుందని తెలిపారు. రాబోయే పార్లమెంట్ (యం. పి.) జహీరాబాద్ సిటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీతో గెల్పించుకొని ఇతర పార్టీలకు సంకేతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంత రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, విట్టల్ గురూజీ, చౌకావార్ హన్మాండ్లు, ధరస్వార్ సాయిలు, వాటనల్ వార్ రమేష్, అబ్బు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చొప్పదండి లోని డీ 87 కాలువ నందు గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**చొప్పదండి లోని ఝాన్సీ స్కూల్ సమీపంలో డీ 87 కాలువలో దొరికిన మృతదేహం**

చొప్పదండి /కరీంనగర్,మార్చి 16 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో చొప్పదండి నుండి వెదురు గట్ట వెళ్ళు డీ -87 కెనాల్ నందు , చొప్పదండి ఝాన్సీ స్కూల్ దగ్గరలో ఒక గుర్తు తెలియని మగ మృతదేహం ఉన్నదని సమాచారం రాగా లష్కర్ గా పని చేయు గోపాల్ అనునతని దగ్గర నుండి ఫిర్యాదు తీసుకొని డెడ్ బాడీని బయటకు తీసి సంఘటన స్థలంలోని పోస్టుమార్టం నిర్వహించి ఫోటోలు తీసుకోవడమైనదని చొప్పదండి ఎస్సై ఉపేంద్రా చారీ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతదేహం పూర్తిగా కూలిన స్థితిలో ఉందని,దాదాపు పది పదిహేను రోజుల మధ్యలో చనిపోయినట్టు తెలుస్తుందని, మృతుని ఎత్తు 5.6 " ఇంచులు ఉందని,వయస్సు సుమారు 30- 40 మధ్యలో ఉంటుందని,మృతుడు నలుపు రంగు టీ షర్ట్, మెరూన్ కలర్ కార్గో పాయింట్ ధరించి ఉన్నాడు, పాయింట్ జారిపోకుండా నడుము పై తెలుపు రంగు తాడును కట్టుకున్నాడని, మృతుడి పళ్ళు గార పట్టి ఎత్తు పళ్ళు ఉన్నవని,ముఖం - ఇతర శరీర భాగాలు పూర్తిగా కుళ్లిపోయి గుర్తుపట్టని విధంగా ఉన్నవని ఎస్సై తెలిపారు. మృతుని కి సంబందించిన ఏదైనా సమాచారం ఉన్నచో దయచేసి చొప్పదండి పోలీస్ ల 8712670721 సిఐ నంబర్ ,8712670766ఎస్సై చొప్పదండి ఫోన్ నంబర్ లలో సంప్రదించగలరని తెలిపారు.

# బేటి పడావో,బేటి బచావో కార్యక్రమం పై అవగాహన కల్పించిన మహిళా సాధికారిత కేంద్రం కో- ఆర్డినేటర్ దయా అరుణ



ఓదెల:/పెద్దపల్లి మార్చి 16 (అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని తారక రామా కాలనీ అంగన్వాడి ఐదో కేంద్రంలో మహిళా సాధికారిత కేంద్రం కో- ఆర్డినేటర్ దయా అరుణ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఓదెల అంగన్వాడి సెంటర్ పరిధిలోని 19 అంగన్వాడీ కేంద్రాల టీచర్లు,సూపర్వైజర్ ఉమాదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ ఉమాదేవి గర్భిణి స్త్రీలు,బాలింత తల్లులకు పోషక ఆహార విలువలను, పూర్వ ప్రాథమిక పాఠశాల ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. అదే విధంగా మహిళా సాధికారిత కేంద్రం కో- ఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా సాధికారత యొక్క ముఖ్య ఉద్దేశాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఈ రోజుల్లో మహిళలు అనేక రంగాల్లో ముందున్నప్పటికీ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. వాటిని అధిగమించి ముందుకు వెళ్లే దిశగా ఉండాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలని,సఖి,అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ 181,1098, 155209, 14567, 112, 14416, 1930 మొదలగు నంబర్లను అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ షహబ్ ఖాన్ మాట్లాడుతూ పరిశుభ్రత,ఆరోగ్య పోషక విలువలు,గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తగు చర్యల గురించి సూచించారు. అన్న ప్రసానం, గర్భిణి స్త్రీలకు శ్రీమంతం,అక్షరభ్యాసం కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సమ్మక్క,కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు స్థానిక మహిళలు,గర్భిణీలు, బాలింత తల్లులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం... పరకాల ఎమ్మెల్యే. రేవూరి ప్రకాష్ రెడ్డి



వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం/మున్సిపాలిటీ/అక్షరం న్యూస్ :అధికారంలోకి వచ్చిందని 100 రోజులలోనే ఇచ్చిన మాట ప్రతీ హామీని అమలు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆదరణ పెంచుకుందని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి అండగా ఉండాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరాడు పరకాల నియోజక వర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 15,16,17 డివిజన్ ల లోని గరీబ్ గర్, కీర్తినగర్ జాన్ పాక, జాన్ పిరిల్,, ఆధర్షనగర్ గొర్రె కుంట,మొగిలిచర్ల గ్రామాలలో పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కారానికి చొరవ చూపాడు.గరీబ్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశాడు. గరీబ్ నగర్, మొగిలిచర్ల గ్రామాలలో వందలాది మంది బీ ఆర్ యస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆహ్వానించారు. దర్గా, మసీద్ దేవాలయాల్లో ప్రార్థనలు,పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందని గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీల హామీని 100రోజులలోనే అమలు చేసి మాట నిలబెట్టుకుంది అని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నాడు.బీ ఆర్ ఎస్ పార్టీ అబద్దాలతో మాయ మాటలతో మభ్యపెట్టి గత 10 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారం చేపట్టి ఇచ్చిన హామీని ఒక్కటి నెరవేర్చకుండా దుర్మార్గమైన పాలన చేసి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశారని, కెసిఆర్ కుటుంబం చేసిన దగా దోపిడీ మోసపూరిత వైఖరిని అసహించుకొని తెలంగాణ ప్రజలు గత ఎన్నికలలో వారిని ప్రాంతాలలో తొక్కారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బు సంచులతో మోసపు మాటలతో మరో సారి ఓటు అడగడానికి బీ ఆర్ ఎస్ నేతలు వస్తారని వారికి కెసిఆర్ కుటుంబ దోపిడీని.ఎండకట్టి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ప్రజలకు పిలుపు నిచ్చాడు.



# బలం పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

- **వరంగల్ పశ్చిమలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్న ప్రజలు.**
- **బిఆర్ఎస్ %డ% బిజెపి పార్టీల పై అసహనంతో పార్టీల నుండి భారీగా చేరికలు.**
- **మాజీ ఎమ్మెల్యే. వినయ్ భాస్కర్ పై అసహనం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు.**

హన్మకొండ జిల్లా /హైదరాబాద్ /అక్షరం న్యూస్ :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాల పట్ల విసుగెత్తి కాంగ్రెస్ పార్టీ లో చేరారు అని బడుగు బలహీన వర్గాల, పేదల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ ధ్వారా నే సాధ్యం అని అన్నాడు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ఈ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో, మాజీ ఎమ్మెల్సీ, వరంగల్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి భాస్కర్, వరంగల్ పశ్చిమ కార్పొరేటర్లు 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలిగంటి రాములు 54వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సందర్బంగా రేవంత్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారడు.అనంతరం గౌరవ ముఖ్యమంత్రి శ్రీఎనుముల రేవంత్ రెడ్డి ని కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి 10వ డివిజన్ కార్పొరేటర్ తోటబివెంకన్న, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిళ్ళ రాజు, అజిజ్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తాటిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, అబుబాకర్, మర్రి జనార్దన్ పటేల్ , బొజ్జ సమ్మయ్య, నలుబోలా సతీష్, డాక్టర్ శ్రావణ్ కుమార్ , యుగేందర్, రత్నాకర్, గాండ్ల స్రవంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు సంతోషకరం



**సీఎంకు మంత్రులకు స్థానిక ఎమ్మెల్యేకు ధన్యవాదాలు ఆర్యవైశ్య సంఘం నాయకులు**

గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు సంతోషకరం సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులకు ధన్యవాదాలు త్వరగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి అమలు చేయండి పేద ఆర్యవైశ్యులకు ఎంతో ఉపయోగ పడుతుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెనిశెట్టి నటరాజశేఖర్ కోశాధికారి తిరుమల కిషోర్ వెంకటరమణ వెంకటేశ్వర్లు చిదురాల రవీందర్ లు అన్నారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప పనిని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా రంజక పాలనలో ఆర్యవైశ్యుల కోసం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు ఆర్యవైశ్యులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న రాజకీయ పార్టీలు తమకు ప్రాతినిధ్యం సరిగా ఇవ్వడం లేదని ఎన్నికల సమయంలో టికెట్లు కేటాయించడం లేదని కనీసం ఈసారైనా కార్పొరేషన్ చైర్మన్ నామినేట్ పదవులను 50% ఆర్యవైశ్యులకే కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే ను కోరారు.ఈ విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నటరాజశేఖర్ చితురాల రవీందర్ వెంకటరమణ కిషోర్ వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకురాలు గాదే స్రవంతి తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత కు ఆత్మీయ సమ్మేళనం సన్మాన సభ

హన్మకొండ జిల్లా /భద్రాద్రి కొత్తగూడెం /అక్షరం న్యూస్ :

డాక్టర్ అనితా రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర బెస్ట్ పర్ఫెక్ట్ పర్ఫమర్ లీడర్ అవార్డు, -2024 ,ఆత్మీయసమ్మేళనంలో ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమీషన్ ఆద్వర్యంలో నేషనల్ లెవల్ కన్జుమర్ రైట్స్ మీటింగ్ భద్రాద్రీ కొత్తగూడెంలో ఓ ప్రవేటు హాలు నందు పెద్ద ఎత్తున నిర్వహించారు వివిధ రాష్ట్రలా నుండి హాజరైనారు.తెలంగాణా రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి కూడా అతిథిగా పాల్గొన్నారు.వినియోగదారుల రక్షణ చట్టం పై అందరికంటె ఎక్కువ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వినియోగదారులు మోసపోకుండా చూడడం, మోసపోయినవారిచే వినియోగదారుల కోర్టు లో కేసులు వేయించి నష్ట పరిహారం ఇప్పించడం, ఇలా ఎన్నో సమాజిక హతం కోసం గత ఇరవై అయిదు సంవత్స



రాలుగా ఆమె చేస్తున్న సేవలు గుర్తించి అత్యంత ప్రెస్టేజియస్ అవార్డు "తెలంగాణ రాష్ట్ర బెస్ట్ పర్ఫెక్ట్ పర్ఫమర్ లీడర్ అవార్డు " అందించామని ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ గారు తెలియచేసి, వారు, అడ్మిన్ చైర్మన్ డాక్టర్ రామానుజ స్వామి, మిగతా అతిధుల చేతుల మీదుగా డాక్టర్ అనితా రెడ్డి కి అవార్డు ను మెడల్ ను అందించారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ అత్యంత గౌరవ ప్రథమైన అవార్డు దక్కించుకోవడం సంతోషంగా ఉందని అది కూడా తెలంగాణకు దక్కడం మరింత సంతోషంగా ఉందని, ఈ అవార్డు మరింత బాధ్యత పెంచిందని ప్రతి జిల్లా లో మరిన్ని వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరుస్తు వినియోగదారులు మోసపోకుండా చూస్తానని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమం లో ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ గారు, అడ్మిన్ డాక్టర్ రామానుజ స్వామి, తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి, రామ్ రెడ్డి, ఉషారాణి, నాగబండి రమేష్, మధుబాబు, మంగ,దేవా సాంబమూర్తి, జైపాల్ రెడ్డి, వివిధ రాష్ట్రలా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లేబర్ ఆఫీసర్ పై అవినీతి ఆరోపణలు అవాస్తవం

**రాజకీయ మెప్పుకోసం మంచి అధికారిపై నిందలు మోపిన వారిని చర్యను ఖండిస్తున్నాం**

**భవన నిర్మాణ కార్మిక సంఘం. విశ్వబ్రాహ్మణ మనమయ సంఘం నేతలు.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్:

గోదావరిఖని లేబర్ ఆఫీసర్ పై కొందరు అసత్యపు ఆరోపణలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని మంచి అధికారిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న కొందరు తమ రాజకీయ మెప్పు కోసం కార్మికుల శ్రేయస్సు కోసం జీవిత బీమా కోసం స్వచ్ఛందంగా పనిచేస్తూ కార్మిక వర్గం మన్ననలను పొందుతున్న మంచి లేబర్ ఆఫీసర్ పై అవినీతి ఆరోపణలు చేసిన వారి తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు భోగి వెంకటేష్ విశ్వబ్రాహ్మణ మనవాయ సంఘం అధ్యక్షులు కట్టెజుల నారాయణ చారి అన్నారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికులకు ఇన్సూరెన్స్ పథకం వర్తించడంలో సరైన కార్మికులకే ప్రమాదం జరిగిన ప్రమాదవశాత్తు గాయపడిన ఇన్సూరెన్స్ వర్తించేలా సక్రమంగా పనిచేస్తూ కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న లేబర్ ఆఫీసర్ పై కొందరు పని కట్టుకొని అవినీతి ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇంత మంచి లేబర్ ఆఫీసర్ ఈ ప్రాంతంలో ఉండడం సంతోషకరమని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సంఘటిత అసంఘటిత కార్మికులకు ప్రతి ఒక్కరికి గుర్తించి బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారని వారన్నారు.ఈ విలేకరుల సమావేశం లో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులతో పాటు విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నాయకులు భవన నిర్మాణ కార్మికులు వడ్రంగి మేషన్ తదితర కుల వృత్తులు చేసే కార్మిక వర్గం పాల్గొన్నారు.


## శరవేగంగా ఒసేయ్ అరుంధతి నిర్మాణం



మార్చి 16(అక్షరం న్యూస్:

వెన్నెల కిషోర్, కమల్ కామరాజు, మోనికా చౌహాన్ ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం 'ఒసేయ్ అరుంధతి' విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో గూడూరు ప్రణయ్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఈ విషయం తెలుపుతూ ఓ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత గూడూరు ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ.. కమల్ కామరాజు, వెన్నెల కిషోర్, మోనికలతో ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్‌గా 'ఒసేయ్ అరుంధతి' సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇల్లాలు అరుంధతి.. తన పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుంది. ఓసారి సత్యనారాయణ స్వామి వత్రం చేయాలని అనుకుంటుంది. అయితే అనుకోకుండా అరుంధతికి ఓ సమస్య వస్తుంది. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకుంటూ ఇంటి పరువును ఎలా కాపాడుకుంటుందనేదే 'ఒసేయ్ అరుంధతి' సినిమా. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ ప్రధానంగా సాగే చిత్రమిది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.

## రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు



మార్చి16(అక్షరం న్యూస్:

వారం వారం టీవీ ఛానల్‌లో 'జబర్దస్త్' షోతో ఎందరినో అభిమానులను సంపాదిస్తున్న రష్మి గౌతమ్ సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుకుగా ఉంటుంది. ఒక పక్క యాంకరింగ్ చేస్తూనే, మరో పక్క సినిమాల్లోనూ నటిస్తూ ఉంటుంది రష్మి. తన సామాజిక మాధ్యమంలో ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను పెడుతూ కనువిందు చేస్తూ ఉంటుంది. ఆమెకి స్టైల్ గా ఎలా ఉండాలో బాగా తెలుసనీ, అలాగే ఎటువంటి అవుట్ ఫిట్స్ వేసుకుంటే ఆమె బాగుంటుందో ఆమె అభిమానులు ఆమె ఫోటోలపై వ్యాఖ్యానాలు కూడా పెడుతూ వుంటారు. ఇన్‌స్టాగ్రామ్ లో రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు వున్నారంటే ఆమె ఎంత పాపులర్ సెలబ్రెటీనో అర్థం చేసుకోవచ్చు. తన సామాజిక మాధ్యమం ద్వారా పెంపుడు జంతువులకు సపోర్టివ్ గా ఎక్కువగా మాట్లాడుతూ వాటిగురించి ఎంతో తపన పడుతూ ఉంటుంది రష్మి. అలాగే సామాజిక మాధ్యమాల్లో తన గురించి ఎవరైనా ఏమైనా మాట్లాడినా కూడా వెంటనే వాళ్ళకి తగు రీతిలో సమాధానం ఇస్తూ ఉంటుంది. సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు, సమస్యలపై కూడా సామాజిక మాధ్యమంలో తనదైన రీతిలో గళం విప్పుతుంది.. రష్మి గౌతమ్ ఇప్పుడు కాదు సుమారు రెండు దశాబ్దాల క్రితమే సినిమాల్లోకి ఆరంగేట్రం చేసింది. ఉదయ్ కిరణ్ కథానాయకుడిగా నటించిన 'హోలీ' (2002) అనే సినిమా ద్వారా సినిమా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత వరసగా చాలా సినిమాలు చేసినా 2015లో వచ్చిన 'గుంటూరు టాకీస్' రష్మికి చాలా మంచి పేరు తీసుకొచ్చింది. సినిమాలోనే కాకుండా టీవీ లో కూడా చాలా షోస్ కి యాంకరింగ్ చేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది రష్మీ. ఇప్పుడు 'జబర్దస్త్' షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోంది, అలాగే 'ఢీ' అనే షో కి కూడా వ్యాఖ్యాతగా చేస్తూ ఎంతోమంది అభిమానుల ప్రేమలను గెలుచుకుంటోంది రష్మి.

## కరీంనగర్ ప్రతిమలో భారీగా నగదు

- **తనిఖీల్లో రూ.6.67 కోట్లను స్వాధీనం**
- **ఆ డబ్బు వినోద్‌దే అంటూ ఆది శ్రీనివాస్ ఆరోపణ**

కరీంనగర్,మార్చి16అక్షరం న్యూస్:

కరీంనగర్‌లో భారీగా నగదు పట్టుబడింది. పట్టణంలోని ప్రతిమ హోటల్‌లో తనిఖీలు చేపట్టిన పోలీసులు.. రూ. 6.67 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో డబ్బును సీజ్ చేశామని ఏసీపీ నరేందర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొమ్మును కోర్టులో డిపాజిట్ చేస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులపై వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏళ్లు రాష్ట్రంలో అవినీతి అక్రమాలు భారీగా జరిగాయని ఆరోపించారు. కరీంనగర్ ప్రతిమ మల్టిప్లెక్స్ లో దొరికిన రూ. 6 కోట్ల 67 లక్షల డబ్బు ఎవరివని ప్రశ్నించారు. కేసీఆర్ అత్యంత సన్నిహితుడు బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ దే ప్రతిమ హోటల్ అని చెప్పారు. ఆర్టీసీ స్థలంను లీజుకు తీసుకుని ప్రతిమ మల్టిప్లెక్సీ కట్టారని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ రాకముందే విచ్చల విడిగా డబ్బుల పంపిణీ చేసేందుకు బీఆర్ఎస్ నేతలు ప్లాన్ చేశారని ఆరోపించారు. 10 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న డబ్బులతో మళ్ళీ ఎంపీ ఎన్నికల్లో గెలువాలని చూస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబంకి కామధేనుగా మారిందన్నారు. కవిత అరెస్ట్ ఓ డ్రామా అని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల కోసమే బీజేపీ, బీఆర్ఎస్ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రజలు అనుకుంటున్నారని బీజేపీ నేతలే గతంలో ఎన్నోసార్లు చెప్పారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మరని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ ఎంపీ స్థానాలు వస్తాయని చెప్పారు.

# కంటోన్మెంట్ బరిలో లాస్య సోదరి

**పోటీలో ఉంటానని వెల్లడించిన నందిత**

హైదరాబాద్,మార్చి16(అక్షరం న్యూస్:

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఇక్కడ యువ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. దీంతో 17 పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ శాసనసభ నియోజకవర్గానికి మే13 వ తేదీన పోలింగ్ జరగనుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక్కడి నుంచి గత ఎన్నికల్లో లాస్యనందిత బీఆర్ఎస్ నుంచి పోటీచేసి గెలుపొందగా.. బీజేపీ నుంచి శ్రీ గణెలిష్, కాంగ్రెస్ నుంచి గద్దర్ కుమార్తె వెన్నెల పోటీ చేశారు. ప్రస్తుతం కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నిక జరగనుండటంతో ఎవరు పోటీలో ఉంటారనే చర్చ నెలకొంది. కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా లాస్య నందిత సోదరి నివేదిత పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల షెడ్యేల్ విడుదలైన రోజే ఆమె బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. దీంతో కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత పోటీలో ఉండటం ఖాయంగా కనిపిస్తోంది. కంటోన్మెంట్ నుంచి తన పోటీపై దివంగత నేత సాయన్న కుమార్తె నివేదిత స్పందించారు. తనతండ్రి సాయన్నకు మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలు తన సోదరి లాస్య నందితను గెలిపించారని, దురదృష్టవశాత్తు తన సోదరి ప్రమాదంలో మృతిచెందారని నివేదిత తెలిపారు. స్థానిక నాయకత్వం కంటోన్మెంట్ బరిలో ఉండాలని కోరుకుంటు న్నారని.. వాళ్లందరి మద్దతుతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆమె ప్రకటించారు. రోవైపు బీజేపీ, కాంగ్రెస్ పోటీపై క్లారిటీ రాలేదు. ఒకవేళ పోటీచేస్తే బీజేపీ తరపున గత ఎన్నికల్లో పోటీచేసిన శ్రీగణెలిష్‌కు టికెట్ ఇస్తుందా... వేరే అభ్యర్థిని పోటీకి నిలుపుతుందా అనేది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ సైతం గద్దర్ కుమార్తెకు మళ్లీ టికెట్ ఇస్తుందా లేదా అనేదానిపై డైలమా కొనసాగుతోంది.

# టిడిపిలో చేరిన మాగుంట శ్రీనివాసులు రెడ్డి

- **కొడుకు రాఘవరెడ్డితో కలసి వచ్చి చేరిక**
- **కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు**



అమరావతి,మార్చి16(అక్షరం న్యూస్:

ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కుమారుడు మాగుంట రాఘవరెడ్డి కూడా పార్టీలో చేరారు. ఒంగోలు పార్లమెంటు సభ్యుడిగా మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ఇప్పటికే మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రకటించారు. తాను మాత్రం రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకుంటున్నట్లు ఆయన ఇటీవల ప్రకటించారు. వీరితో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, అద్దంకి వైసీపీ నేతలు బాచిన చెంచు గరటయ్య, కృష్ణచైతన్యలు కూడా టీడీపీలో చేరారు. వీరందరినీ చంద్రబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీలో ఎంపీ మాగుంటకు టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నాలు చేశారు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి.. అది సాధ్యం కాకపోవడంతో.. క్రమంగా వైసీపీకి దూరం అయిన మాగుంట.. ఆ తర్వాత టీడీపీ నేతలతో టచ్‌లోకి వెళ్లారు. ఒంగోలులో బలమైన అభ్యర్థి కోసం చూస్తున్న టీడీపీకి.. మాగుంట కుటుంబం నుంచి వ్యక్తి అయితే సరిపోతారన్న కారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని మిగిలిని అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక విషయంలో మాగుంట సూచనలను టిడిపి అధిష్టానం పరిగణలోకి తీసుకునే అవకాశాలుఉన్నాయి. టిడిపిలో చేరిన వెంటనే పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టిడిపి అభ్యర్థులతో మాగుంట సమావేశం కానున్నారు. 2014 ఎన్నికల్లో కూడా ఇదే జరిగింది. అప్పట్లో కాంగ్రెస్ ఎంపిగా ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డి వైసిపి టికెట్‌పై పోటీ చేసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు? దీంతో విధిలేని పరిస్థితుల్లో టిడిపిలో చేరి బిజెపి-టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఒంగోలు పార్లమెంట్ నుంచి పోటీ చేసి కేవలం 15 వేల ఓట్ల తేడాతో మాగుంట ఓడిపోయారు? అయితే 2014 ఎన్నికల్లో టిడిపి ఎపిలో అధికారంలోకి రావడంతో మాగుంటను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీకి దించడంతో ఆయన గెలుపొందారు. ఆ సమయంలో మాగుంటకు మంత్రి పదవి ఇస్తారని ఆశించారు. అయితే చంద్రబాబు మాగుంటకు మంత్రి పదవి ఇవ్వలేదు. అనంతరం 2019 ఎన్నికల్లో మాగుంట తిరిగి వైసిపిలో చేరి ఒంగోలు పార్లమెంట్ నుంచి వైసిపి టికెట్‌పై పోటీ చేసి 2.14 లక్షల భారీ మెజార్టీతో గెలుపొందారు. తిరిగి 2024లో కూడా మాగుంట వైసిపి టికెట్‌పై పోటీ చేసేందుకు చివరివరకు పోరాడారు. అయితే ఆయనకు వైసిపి అధినేత, సియం వైయస్ జగన్ ఈసారి ఎంపి టికెట్ ఇచ్చేందుకు ససేమిరా ఒప్పుకోలేదు. మాగుంట కాంబినేషన్ అయితే ఒంగోలుతో పాటు మరో రెండు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్దులు గెలుపొందే అవకాశాలు ఉన్నాయని భావించిన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి మాగుంట కోసం చివరి వరకు పార్టీ అధిష్టానంతో పోరాడారు? అయితే బాలినేని ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఈసారి మాగుంట తనదారి తాను చూసుకున్నారు? ఫిబ్రవరి 28వ తేదిన మాగుంట పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. మాగుంట రాగవ ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇరుక్కుని అప్రూవర్ గా మారారు.

# ఎన్‌డిఏ నుంచి ఎవరు వెళ్లినా వద్దనలేదు

- **తిరిగి వస్తామంటే కాదన లేదు**
- **టిడిపి కూడా వస్తామంటే కాదనలేదు**
- **పొత్తులపై స్పష్టం చేసిన అమిత్ షా**

న్యూఢిల్లీ,మార్చి16అక్షరం న్యూస్:

టీడీపీ, జనసేనలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరాయి. ఏపీలో త్వరలోనే జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ,- తెలుగు దేశం -జనసేన చేతులు కలిపి పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలు సంయుక్తంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ వైఎస్సార్ సీపీపై పోటీ చేయనున్నాయి. అయితే.. ఆరు సంవత్సరాలకు పైగానే ఎన్డీయే కూటమికి దూరంగా ఉండడం.. ఇప్పుడు ఎన్నికలకు ముందు బీజేపీతో టీడీపీ చేతులు కలిపి ఎన్డీయేలో చేరికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందేహాలకు ఇప్పటి వరకు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు మాత్రమే సమాధానం చెబుతూ వచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలనను పారదోలేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీతో చేతులు కలిపామని ఆయన వ్యాఖ్యానిస్తూ వస్తున్నారు. 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో నడవాలంటే కేంద్రం సహకారం అవసరమని.. అందుకే బీజేపీతో చేతులు కలిపామని చంద్రబాబు చెప్పారు. అంతేకాదు.. కేంద్రంతో తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అయితే..ఈ విషయంపై ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఎవరూ స్పందించలేదు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును మేం ఎన్డీయే కూటమి నుంచి వెళ్లిపోవాలని చెప్పలేదు. ఆయనంతట ఆయనే వెళ్లిపోయారు. తిరిగి మళ్లీ రమ్మని కూడా అనలేదు. ఆయనంతట ఆయనే తిరిగి వచ్చి చేతులు కలిపారు. ఎన్డీయే కూటమిలో ఉన్న ఎవరినైనా మేం కాదనలేదు. వచ్చి కలుస్తామంటే వద్దనలేదు అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తాజాగా శుక్రవారం రాత్రి ఓ ప్రధాన వార్తా సంస్థ ఢిల్లీలో నిర్వహించిన కాంక్లేవ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ-జనసేనలతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే జత కట్టడంపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. 2018లో చంద్రబాబు తనంతట తానే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వెళ్లిపోయారని.. అప్పుడు తాము అడ్డు చెప్పలేదని అన్నారు. అయితే.. తమను కాదనుకున్న తర్వాత.. చంద్రబాబు 2019లో జరిగిన ఏపీ ఎన్నికల్లో ఓడిపోయారని షా చెప్పారు. దీంతో ఆయన రియలైజ్ అయ్యారని చెప్పారు. గత అనుభవాల నేపథ్యంలోనే తిరిగి ఎన్డీయే కూటమిలో చేరేందుకు చంద్రబాబు ఆసక్తి చూపించారని అమిత్ షా(ంపతిబిరబరజీ) చెప్పారు. వస్తామన్న పార్టీకి తాము అడ్డు చెప్పబోమని, అందుకే చేతులు కలిపామని వ్యాఖ్యానించారు. ఇక, ఇదే సమయంలో రాజ్యసభలో వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం జగన్ మోహన్‌రెడ్డికి చెందిన ఎంపీలు బీజేపీకి మద్దతుగా అనేక సందర్భాల్లో ఎన్డీయేకి సహకరించారు కదా.. ఇప్పుడు ఆయనపైనే ఎందుకు తలపడుతున్నారన్న ప్రశ్నకు కూడా అమిత్ షా ఆసక్తికర సమాధానం చెప్పారు. పార్లమెంటులో ఓటింగుకు, రాజకీయ పార్టీల మధ్య పొత్తులకు సంబంధం ఉండదు. పార్టీల మద్దతు ద్వారా పార్లమెంటులో ప్రజలే ఓటేస్తారు.

## లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులను పరిష్కరించుకోవాలి..

-సివిల్ జడ్జ్ శివరంజని..




**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 16(అక్షరం న్యూస్ ):** లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులను పరిష్కరించుకోవాలని,కోర్టుల చుట్టూ తిరుగుతూ కక్షిదారులు సమయాన్ని వృధా చేసుకోవద్దని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజని అన్నారు. లోక్ అదాలత్ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టులో కక్షిదారులతో సివిల్ జడ్జ్ శివరంజని మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గమని వివాదాలు పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సివిల్ కేసులు మాత్రమే ఇందులో పరిష్కరించుకోవచ్చుని పేర్కొన్నారు. పట్టింపులకు పోయి కేసులంటు కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలం, ధనం వృధా చేసుకోవద్దని సూచించారు. కోర్టుల చుట్టూ తిరగడం వల్ల కక్షిదారుడితో పాటు కక్షిదారుడి కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. లోక్ అదాలత్ లను ఉపయోగించుకొని సివిల్ కేసులను, పరిష్కరించుకొదగ్గ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు తాగు సౌకర్యాలు కల్పించండి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 16 అక్షరం న్యూస్:** ఆర్ 3 డివిజన్ లోని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఏడవ తేదీన వేతనాల చెలించే విదంగా వేసవి కాలానికి సంబంధించిన మజ్జిగ , ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ షెల్టర్స్ త్రాగునీరు కాన్వెంట్స్ తదితర సౌకర్యాలను కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల వెంకన్న ఎస్ఎస్ఓ సెక్యూరిటీ ఆఫీసర్ లక్ష్మీనారాయణ కి వినతి పత్రం ఇచ్చి కార్మికులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముసలి రమేష్, కుమారస్వామి, చంద్రమోహన్ సారయ్య, తిరుపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ డిప్యూటీ తహసిల్దార్‌పై దాడి ఘటనకు నిరసన



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చ్ 16 :** జనగామ జిల్లా కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ గా పనిచేస్తున్న జగన్ పై వడ్లకొండ గ్రామానికి చెందిన కొందరు భూమి పట్టా విషయంలో దాడికి పాల్పడటం పట్ల శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద మండల రెవిన్యూ అధికారులంతా కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. పోలీసులు దాడికి బాద్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో తహసిల్దార్ పురం యుగంధర్, ఎమ్మార్ఐ బలరాం, ఏ ఆర్ ఐ శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, సర్వేయర్ మహేందర్, జూనియర్ అసిస్టెంట్లు అనిత,ఐల మల్లయ్య, శారద, రికార్డు అసిస్టెంట్లు రవీందర్, అనిల్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం..

- రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన..
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**ఖమ్మం/తల్లాడ మార్చి 16 (అక్షరంన్యూస్):** నేలకొండపల్లి :చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువుమదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన , కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ఐదు గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక మరో హామీని కూడా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లోఎంపీపీ వజ్జ రమ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవింద రావు, అరేకట్ల గురవయ్య, ఈపూరి శ్రీనివాస రెడ్డి, రాము, బట్ట పోతుల కిరణ్, పుల్లయ్య, సైదులు, వెంకటేశ్వరరావు, అంజని, నాగరాజు, రమేష్, కట్టేకొల సుధాకర్, మైసా శంకర్, బొడ్డు బొందయ్య, మదార్, శ్రీను, రామారావు, సుభాని తదితరులు ఉన్నారు.






# కురుమలకు యాదవులకు వేరు వేరుగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- కోహెడ మండల కురుమ సంఘం అధ్యక్షులు కోనే శేఖర్ కురుమ



**కోహెడ/సిద్దిపేట,మార్చి 16 (అక్షరం న్యూస్):** ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన కురుమ యాదవ కార్పొరేషన్ నీ కురుమలందరూ వ్యతిరేకిస్తున్నారని కురుమలకు, యాదవులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు కోనే శేఖర్ కురుమ అన్నారు.భారతదేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్న అనాదిగా కురుమ కులస్తులు అందుచేత గురవుతున్నారని రాజకీయంగా ఉద్యోగ పరంగా గొల్ల కులస్తులతో కురుమలను కలుపుతూ అన్యాయం చేస్తున్నారు. ఈ ప్రకారంగా కురుమ కులస్తులు స్వతంత్రంగా ఏ పదవి పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కురుమల వృత్తి గొర్ల కాపర్లు యాదవుల వృత్తి పశు పోషకులుగా వృత్తులు వేరుగా సాంప్రదాయంగా జీవనం కొనసాగిస్తున్నారు , గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గొల్ల కురుమ భవనం ఏర్పాటు చేసినప్పుడే కురుమలందరు వ్యతిరేకించి కురుమ భవనం వేరుగా నిర్మించుకున్నామన్నారు. కురుమలు బిసి బి(11) యాదవులు బిసి డి-(33) లో ఉన్నారు. రాజ్యాంగం ప్రకారం కురుమలం వేరు యాదవులు వేరు వేరైనా వారిని మళ్లీ ఒకటిగా చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లయితే కురుమలు మేమందరం కూడా ఎంతగానో నష్టపోతాము అంతేకాకుండా రాన్నున్న రోజుల్లో కురుమ అనే కులం అంతరిస్తుందన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై పునరాలోచించి కురుమలకు వేరు యాదవులకు వేరుగా కార్పొరేషన్ ఏర్పాటు చేయగలరని రాష్ట్ర కురుమల అందరి పక్షాన ఈ రోజు కోహెడ మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో సిద్దిపేట జిల్లా కురుమ సంఘం సహాయ కార్యదర్శి చిగురు కొమురయ్య మరియు మండల కురుమ సంఘం నాయకులతో కలిసి కోహెడ మండల కురుమ సంఘం అధ్యక్షులు కొనే శేఖర్ కురుమ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు చుక్క అశోక్, ప్రధాన కార్యదర్శి కూకట్ల శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఇరు రాజయ్య, నాయకులు కోహెడ మాజీ ఉపసర్పంచ్ యాద అశోక్, సుర్ కుమార్ , దయ్యాల మహేందర్ , సురు రాజు, శెట్టి యాదగిరి , చిగిరి రాజ మల్లయ్య, దయ్యాల రాజయ్య, గుడ్ల సమ్మయ్య, వివిధ గ్రామాల కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

- జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3,36,784 కేసులు పరిష్కారం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.16/ అక్షరం/ లీగల్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు చైర్మన్ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆదేశాల ప్రకారం శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3,36, 784 కేసులకు పరిష్కారం లభించిందని , బాధితులకు రూ4. 75 లక్షలకు పరిహారాన్ని చెల్లించినట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ జి. భానుమతి తెలిపారు. ఇందులో కుటుంబ ఘర్షణ కేసులు, చెక్ బౌన్స్ కేసులు,ఎస్‌టీసీ, ప్రీలిటిగేషన్ కేసులు, ఎక్సైజ్ కేసులు, సీసీ ఐపీసీ కేసులు, క్రిమినల్ కేసులు, ఉన్నాయని తెలిపారు. అదే విధంగా జాతీయ లోక్ అదాలత్‌తో 18 సివిల్ కేసులు, 3,746 క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ చాలన్ లు, ప్రీ లిటిగేషన్ కేసులలో బ్యాంకు 4, 12 మనీ మరియు మ్యాట్రిమోనియల్ కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. వివిధ న్యాయస్థానాల్లో 10 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేసి కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో మోటరు వాహన ప్రమాదంలో 77 లక్షల 80 వెల రూపాయలకు నష్ట పరిహారం చెల్లించేల ఇన్సూరెన్స్ కంపెనీలకు లోక్ అదాలత్ ఆదేశాలిచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏ.సుచరిత, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సాయి శ్రీ, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. శివ నాయక్, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రావిలాల రామారావు, లక్కినేని సత్యనారాయణ, జివికే మనోహర్రావు, కాసాని రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# అంతర్గం, రామగుండం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ





**జ్యోతి నగర్ మార్చి16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అంతర్గం, రామగుండం పోలీస్ స్టేషన్ ను శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను, సిసి కెమెరాల పనితీరు ను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు పై, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.నేరాల నియంత్రణ కు తీసుకొంటున్న చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూకోట్స్ టీమ్‌లు 24 గంటలపాటు పని చేస్తాయన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి రమేష్, సీఐ అజయ్ బాబు , ఎస్ఐ లు వెంకట్ , సతీష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సగర కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎంను కలిసిన నాయకులు




- కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చిన మంత్రి పొన్నం

**శేరిలింగంపల్లి ది క్రైమ్ న్యూస్ మార్చి 16:** తెలంగాణ సగర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలితో పాటు బడ్జెట్ కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ కలిసి విజ్ఞప్తి చేసింది. సగరుల జీవనస్థితిగతులను వివరిస్తూ శనివారం రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అనంతరం రాష్ట్ర బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన సగర సంఘం నాయకులు కులవృత్తి నిర్మాణ రంగం పైనే ఆధారపడిన తమకు ఫెడరేషన్ కాకుండా కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని వేయడంతో పాటు అవసరమైన బడ్జెట్ కేటాయించాలని కోరారు.

అందుకు మంత్రి పొన్నం సానుకూలంగా స్పందిస్తూ పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఇతర బిసి కులాలతో పాటుగా సగర కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, హన్మకొండ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్ సగర, మాజీ కార్పొరేటర్లు విద్యాసాగర్, రవీందర్ సగర, సీనియర్ నాయకులు నలుబాల సతీష్ సగర తదితరులు ఉన్నారు.

# కవితక్క అరెస్ట్..

-మోడీ దిష్టిబొమ్మ దహనం
-ప్రమాదవశాత్తు పాయింటుకు అంటుకున్న నిప్పు



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చి 16 (అక్షరం న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవిత అరెస్టు అయిన సందర్భంగా సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మోడీ దిష్టిబొమ్మను దహనం చేసే క్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తకు ప్రమాదవశాత్తు పాయింట్ కు నిప్పు అంటుకుంది. తేరుకున్న తోటి కార్యకర్తలు మంటలు ఆర్పి హాస్పిటల్ కు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు
- ఏప్రిల్ 18న నోటిఫికేషన్ ,ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్
- సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా.
- అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/మార్చి.16/ అక్షరం న్యూస్ :** భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా కోరారు .పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ...భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 9 లక్షల 84 వేల 906 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 4 లక్షల78 వేల 685, మహిళలు 5 లక్షల6 వేల 165 మంది మరియు ట్రాన్స్ జెండర్స్ 56 మంది ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. కులం, మతం ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు.

**ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్పీ..**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి , అడిషనల్ డి ఆర్డి ఓ రవి, కలెక్టరేట్ సూపర్డెంట్ తిరుమల చారి, ఎలక్షన్ సూపరింటెండెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి సుశీల్ మరియు ఎలక్షన్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాం..





- విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్

**ఖమ్మం/వైరా మార్చి 16 (అక్షరంన్యూస్):** సమాజంలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఎస్సార్ విద్యాసంస్థల అధినేత సంక్రాంతి రవికుమార్ అన్నారు. శనివారం వైరా స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సభకు విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో వైరా ప్రాంతంలో డిగ్రీ కళాశాలను నిర్వహిస్తున్నామని,నైతిక విలువలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం ఐసెట్ ఫలితాలలో సిద్ధార్థ డిగ్రీ కళాశాలకు చెందిన మంచి కంటి ధనుష రాష్ట్రస్థాయి ర్యాంకు (94.98/100)సాధించిందని అదే రకంగా అనేకమంది విద్యార్థులు వివిధ యూనివర్సిటీ లలో మంచిర్యాంకు సాధించి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. రాబోయే పోటీ పరీక్షల్లో బాగా ప్రిపేర్ అయ్యి ఉన్నత మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు . అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్పిఓ లింగారావు, మజీద్, వేణు, రాము, చైతన్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభవన్‌లో పాదయాత్ర సంబురాలు..





- పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ఏడాది పూర్తి..
- పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క
- రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు.
- ప్రజాభవన్‌లో డిప్యూటి సీఎం భట్టికి వెల్లు వెత్తిన అభినందనలు...
- ఓయూ నుంచి తరలొచ్చిన విద్యార్థి జేఏసీ నాయకులు..

**ఖమ్మం/వైరా మార్చి 16 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర స్ఫూర్తితో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి నాటి సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సరిగ్గా ఏడాది పూర్తి కావడంతో శనివారం హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో పాదయాత్ర యాదిలో ఏడాది సంబురాలు ఘనం గా జరిగాయి. నాటి పాదయాత్రికుడు, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ను కలువడానికి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజాభవన్‌కు తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది. జై కాంగ్రెస్, జై రాహుల్, జై భట్టి అంటూ కార్యకర్తల నినాదాలతో ప్రజాభవన్ హోరెత్తిపోయింది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సాగిన పాదయాత్ర విషయాలను, విశేషాలను ఈసందర్భంగా నెమరవేసుకున్నారు. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి ధన్యవాదాలు తెలిపారు. కాగా పార్టీ శ్రేణులు భట్టి విక్రమార్కకు పూల మాలలు వేసి, శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలతో ముంచెత్తారు. వైర శాసన సభ్యులు మాలోతు రాందాసు నాయక్, మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్, స్థానికి సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి రాయల నాగేశ్వర్‌రావు, ఓయూ జేఏసీ చైర్మెన్, టిపిసిసి అధికార ప్రతినిధి డా. లోకేష్ యాదవ్, పిసిసి నాయకులు నాయుడు సత్యనారయణ, ఖమ్మం కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తదితరులు ఈ సంబురాల్లో పాల్గొన్నారు. కాగా ఆనాడు పాదయాత్రలో పాల్గొన్న ఓయూ విద్యార్థి నాయకులు ఓయూ జేఏసీ చైర్మెన్ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివచ్చి భట్టి విక్రమార్కతో కేక్ కట్ చేయించి సత్కరించారు.

# చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం..





- రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన..

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**ఖమ్మం/తల్లాడ మార్చి 16 (అక్షరంన్యూస్):** నేలకొండపల్లి :చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువుమదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన , కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ

## అంతర్గత రోడ్లతోనే అభివృద్ధి సాధ్యం...

- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా మార్చి16 (అక్షరంన్యూస్):** అంతర్గత రోడ్లతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎస్.డి.ఎఫ్ నిధులు 8 లక్షల రూపాయల వ్యయంతో కేటాయించిన సిసిరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రారంభమైనదని ప్రజల అభ్యున్నతికి సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు, సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో వసతుల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తలారి చిన్న గురువయ్య, బైరం బాలరాజు, తలారి పాపయ్య, తలారి చందు, గురవయ్య లింగాల మధు, జాన్, గోపయ్య, నాగేష్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన సెక్యూరిటీ జిఎం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్:** సెక్యూరిటీ జిఎం బిఆర్ దీక్షితులు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు ఐపీఎస్ ని కమిషనరేట్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి బోకే ఇచ్చి సన్మానించారు. అనంతరం సింగరేణికి సంబంధించి పలు విషయాలు మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల కాపాడుటకు సింగరేణికి సహకరించాలని సిపి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు సెక్యూరిటీ వేణుమాధవ్, ఆర్జీవన్ ఏరియా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీర రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## ఆస్తిపన్నును చెల్లించాలి : కమిషనర్ శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 16/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివిధ వార్డుల యందు ఆస్తిపన్ను వసూలు ప్రక్రియను కమీషనర్ బీ.శరత్ చంద్ర దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆస్తి పన్నును సకాలంలో చెల్లించాలన్నారు. తద్వారా స్థానికంగా అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందన్నారు. ఆస్తి పన్నును చెల్లించేందుకు ప్రభుత్వం సైతం మంచి అవకాశాన్ని కల్పించిందని వివరించారు. 9 వ వార్డులో కిస్మత్ పూర్, 11వ వార్డులో దర్గా ఖలీజ్ ఖాన్, 17 వ వార్డులో ప్రశాంత్ నగర్ కాలనీలలో ఆయన పర్యటించారు.

## ప్రమాదకరమైన కరెంట్ పోల్‌ను తొలగించాలి

- నరేందర్‌బాబు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 16/ అక్షరం న్యూస్ :** అభ్యుదయ నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో గల కరెంటు పోల్ రోడ్ మీద ఉండడం వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బీజేయంసీ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించి తనిఖీకి వచ్చిన అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ బాబు మాట్లాడుతూ అభ్యుదయ నగర్ ఒకటవ పార్క్ లో గల సత్యమ్మ ఇంటి దగ్గర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ మాటి మాటికి రిపేర్ అవుతుందన్నారు. గతములో అధికారులు సందర్శించి ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని తెలియజేశారు. ఈ విషయంలో వెంటనే 160 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్, మేజ్ అయిన కేబుల్స్ ని రీప్లేస్ చేయమని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా మార్చి 16 అక్షరం న్యూస్:** పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోషణ పక్వాడా కార్యక్రమం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే ఇందులో భాగంగా మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో తల్లులచే ప్రతిజ్ఞ అక్షరభ్యాసం మరియు అన్న ప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడి టీచర్ హాజీరా, మరియు తల్లులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు
- ఏప్రిల్ 18న నోటిఫికేషన్ ,ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్
- సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా.
- అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/మార్చి.16/ అక్షరం న్యూస్ :** భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా కోరారు .పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ...భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 9 లక్షల 84 వేల 906 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 4 లక్షల78 వేల 685, మహిళలు 5 లక్షల6 వేల 165 మంది మరియు ట్రాన్స్ జెండర్స్ 56 మంది ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. కులం, మతం ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు.

**ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్పీ..**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి , అడిషనల్ డి ఆర్డి ఓ రవి, కలెక్టరేట్ సూపర్డెంట్ తిరుమల చారి, ఎలక్షన్ సూపరింటెండెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి సుశీల్ మరియు ఎలక్షన్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాం..





- విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్

**ఖమ్మం/వైరా మార్చి 16 (అక్షరంన్యూస్):** సమాజంలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఎస్సార్ విద్యాసంస్థల అధినేత సంక్రాంతి రవికుమార్ అన్నారు. శనివారం వైరా స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సభకు విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో వైరా ప్రాంతంలో డిగ్రీ కళాశాలను నిర్వహిస్తున్నామని,నైతిక విలువలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం ఐసెట్ ఫలితాలలో సిద్ధార్థ డిగ్రీ కళాశాలకు చెందిన మంచి కంటి ధనుష రాష్ట్రస్థాయి ర్యాంకు (94.98/100)సాధించిందని అదే రకంగా అనేకమంది విద్యార్థులు వివిధ యూనివర్సిటీ లలో మంచిర్యాంకు సాధించి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. రాబోయే పోటీ పరీక్షల్లో బాగా ప్రిపేర్ అయ్యి ఉన్నత మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు . అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్పిఓ లింగారావు, మజీద్, వేణు, రాము, చైతన్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభవన్‌లో పాదయాత్ర సంబురాలు..





- పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ఏడాది పూర్తి..
- పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క
- రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు.
- ప్రజాభవన్‌లో డిప్యూటి సీఎం భట్టికి వెల్లు వెత్తిన అభినందనలు...
- ఓయూ నుంచి తరలొచ్చిన విద్యార్థి జేఏసీ నాయకులు..

**ఖమ్మం/వైరా మార్చి 16 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర స్ఫూర్తితో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి నాటి సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సరిగ్గా ఏడాది పూర్తి కావడంతో శనివారం హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో పాదయాత్ర యాదిలో ఏడాది సంబురాలు ఘనం గా జరిగాయి. నాటి పాదయాత్రికుడు, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ను కలువడానికి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజాభవన్‌కు తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది. జై కాంగ్రెస్, జై రాహుల్, జై భట్టి అంటూ కార్యకర్తల నినాదాలతో ప్రజాభవన్ హోరెత్తిపోయింది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సాగిన పాదయాత్ర విషయాలను, విశేషాలను ఈసందర్భంగా నెమరవేసుకున్నారు. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి ధన్యవాదాలు తెలిపారు. కాగా పార్టీ శ్రేణులు భట్టి విక్రమార్కకు పూల మాలలు వేసి, శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలతో ముంచెత్తారు. వైర శాసన సభ్యులు మాలోతు రాందాసు నాయక్, మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్, స్థానికి సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి రాయల నాగేశ్వర్‌రావు, ఓయూ జేఏసీ చైర్మెన్, టిపిసిసి అధికార ప్రతినిధి డా. లోకేష్ యాదవ్, పిసిసి నాయకులు నాయుడు సత్యనారయణ, ఖమ్మం కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తదితరులు ఈ సంబురాల్లో పాల్గొన్నారు. కాగా ఆనాడు పాదయాత్రలో పాల్గొన్న ఓయూ విద్యార్థి నాయకులు ఓయూ జేఏసీ చైర్మెన్ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివచ్చి భట్టి విక్రమార్కతో కేక్ కట్ చేయించి సత్కరించారు.

# చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం..





- రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన..

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**ఖమ్మం/తల్లాడ మార్చి 16 (అక్షరంన్యూస్):** నేలకొండపల్లి :చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువుమదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన , కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ

## అంతర్గత రోడ్లతోనే అభివృద్ధి సాధ్యం...

- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా మార్చి16 (అక్షరంన్యూస్):** అంతర్గత రోడ్లతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎస్.డి.ఎఫ్ నిధులు 8 లక్షల రూపాయల వ్యయంతో కేటాయించిన సిసిరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రారంభమైనదని ప్రజల అభ్యున్నతికి సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు, సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో వసతుల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తలారి చిన్న గురువయ్య, బైరం బాలరాజు, తలారి పాపయ్య, తలారి చందు, గురవయ్య లింగాల మధు, జాన్, గోపయ్య, నాగేష్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన సెక్యూరిటీ జిఎం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 16/అక్షరం న్యూస్:** సెక్యూరిటీ జిఎం బిఆర్ దీక్షితులు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు ఐపీఎస్ ని కమిషనరేట్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి బోకే ఇచ్చి సన్మానించారు. అనంతరం సింగరేణికి సంబంధించి పలు విషయాలు మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల కాపాడుటకు సింగరేణికి సహకరించాలని సిపి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు సెక్యూరిటీ వేణుమాధవ్, ఆర్జీవన్ ఏరియా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీర రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## ఆస్తిపన్నును చెల్లించాలి : కమిషనర్ శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 16/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివిధ వార్డుల యందు ఆస్తిపన్ను వసూలు ప్రక్రియను కమీషనర్ బీ.శరత్ చంద్ర దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆస్తి పన్నును సకాలంలో చెల్లించాలన్నారు. తద్వారా స్థానికంగా అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందన్నారు. ఆస్తి పన్నును చెల్లించేందుకు ప్రభుత్వం సైతం మంచి అవకాశాన్ని కల్పించిందని వివరించారు. 9 వ వార్డులో కిస్మత్ పూర్, 11వ వార్డులో దర్గా ఖలీజ్ ఖాన్, 17 వ వార్డులో ప్రశాంత్ నగర్ కాలనీలలో ఆయన పర్యటించారు.

## ప్రమాదకరమైన కరెంట్ పోల్‌ను తొలగించాలి

- నరేందర్‌బాబు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 16/ అక్షరం న్యూస్ :** అభ్యుదయ నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో గల కరెంటు పోల్ రోడ్ మీద ఉండడం వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బీజేయంసీ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించి తనిఖీకి వచ్చిన అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ బాబు మాట్లాడుతూ అభ్యుదయ నగర్ ఒకటవ పార్క్ లో గల సత్యమ్మ ఇంటి దగ్గర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ మాటి మాటికి రిపేర్ అవుతుందన్నారు. గతములో అధికారులు సందర్శించి ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని తెలియజేశారు. ఈ విషయంలో వెంటనే 160 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్, మేజ్ అయిన కేబుల్స్ ని రీప్లేస్ చేయమని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా మార్చి 16 అక్షరం న్యూస్:** పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోషణ పక్వాడా కార్యక్రమం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే ఇందులో భాగంగా మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో తల్లులచే ప్రతిజ్ఞ అక్షరభ్యాసం మరియు అన్న ప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడి టీచర్ హజీరా, మరియు తల్లులు పాల్గొన్నారు.